01ATP30F.qxd:01ATP30F.qxd 01/07/26 11:23 PM Page 1



అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

బుధవారం 01 జూలై 2026 పేజీలు : 04

రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌కు ఘన స్వాగతం

గవర్నర్ అబ్దుల్ నజీర్ కు స్వాగతం పలుకుతున్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, ఎస్పీ సతీష్ కుమార్ , తెదేపా నాయకులు సామకోటి ఆదినారాయణ

సతీష్ బాబు, ఆర్డీవో సువర్ణతో పాటు ఇతర అధికారులు ,కూటమి పార్టీల నాయకులు సామకోటి ఆదినారాయణ గవర్నర్‌కు స్వాగతం పలికి కార్యక్రమంలో పాల్గొన్నారు.

శ్రీ సత్య సాయి జిల్లా, జూన్ 30, ప్రభాతవార్త ప్రతినిధి

అనంతపురంలోని కేంద్రీయ విశ్వవిద్యాలయం తొలి స్నాతకోత్సవ కార్యక్రమానికి హాజరయ్యేందుకు పుట్టపర్తి విమానాశ్రయానికి విచ్చేసిన రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ కు పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, ఎస్పీ సతీష్ కుమార్ లు ఘన స్వాగతం పలికారు. బుధవారం సాయంత్రం ప్రత్యేక విమానంలో పుట్టపర్తి విమానాశ్రయానికి చేరుకున్న గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ను వారు మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్ఛాలు అందజేసి ఆత్మీయంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్, జిల్లా ఎస్పీ



నాణ్యమైన ఉత్పత్తులను అందిస్తే ప్రగతి పథంలో పయనించ వచ్చు

- ఫుడ్ ప్రాసెసింగ్‌కు ఎన్నో అవకాశాలు - కాంటినెంటల్ కాఫీ అధినేత చల్లా రాజేంద్ర ప్రసాద్

- చల్లా రాజేంద్ర ప్రసాద్‌ను ఘనంగా సత్కరించిన ఎమ్మెల్యేలు, ఎంపిలు

చల్లా రాజేంద్ర ప్రసాద్‌ను సత్కరిస్తున్న దృశ్యం , రైతులతో ముఖాముఖి నిర్వహిస్తున్న ఎంపి అంబికా లక్ష్మినారాయణ, ఎమ్మెల్యే దగ్గుపాటి చల్లా రాజేంద్ర ప్రసాద్ తదితరులు

అనంతపురం, జూన్ 30 ప్రభాతవార్త బ్యూరో

రైతులు నాణ్యమైన ఆలోచనలతో దృఢ సంకల్పంతో ముందుకు సాగాలని, నాణ్యమైన ఉత్పత్తులను అందించడం ద్వారా అందరూ ప్రగతి పతంలో ముందుకు సాగవచ్చని కాంటినెంటల్ కాఫీ లిమిటెడ్ ప్రాడక్ట్ కార్యనిర్వహణ అధికారి చల్లా రాజేంద్ర ప్రసాద్ వెల్లడించారు. ఉద్యాన శాఖ, కాంటినెంటల్‌కాఫీ వారు సంయుక్తంగా అనంతపురం నగరంలోని శ్రీనగర్ కాలనీలో ఉన్న ఆర్.కే.ఫంక్షన్ హాల్లో మంగళవారం ఉద్యాన పంటలు ఫుడ్ ప్రాసెసింగ్ అవకాశాలపై రైతు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో అనంతపురం ఎంపి అంబికా లక్ష్మినారాయణ, ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, ఏపిఎంఐపి అడిషనల్ ప్రాజెక్టు డైరెక్టర్ ఎం.వెంకటేశ్వర్లు, అడిషనల్ డైరెక్టర్ బి.హరినాథరెడ్డి తదితరులు హాజరయ్యారు. ఉద్యాన పంటల సాగు, ఫుడ్ ప్రాసెసింగ్ అవకాశాలు అనే అంశంపై రైతులతో ముఖాముఖి కార్యక్ర మానికి కాంటినెంటల్ కాఫీ లిమిటెడ్ ప్రాజెక్టులు కార్యనిర్వహణ అధికారి చల్లా రాజేంద్ర ప్రసాద్ ఎక్కువచొరవ చూపారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలతోపాటు ఫుడ్ ప్రాసెసింగ్‌కు అనంతపురం జిల్లాలో ఎలాంటి చర్యలు తీసుకోవాలన్న విషయంపై చల్లా రాజేంద్ర ప్రసాద్, ఏపి ఎంఐపి అధికారులు, ఉద్యాన వన శాఖ అధికారులు అడిగిన మేరకు రైతులు ఎన్నో అభిప్రాయాలను, ప్రతిపాదనలను తీసుకొచ్చారు. ఉద్యానవన పంటల్లో మార్కెటింగ్ సమస్యను పరిష్కరించాలని, ఉపాధిహామీ పథకాన్ని రైతులకు అనుసందానించాలని, నేరేడు, సపోట, తదితర ఉద్యానవన పంట ఉత్పత్తులను వైన్ తయారు చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహించాలని, అనంతపురం జిల్లా ఉద్యాన వన పంటలకు గ్లోబల్ మార్కెట్ అవకాశం కల్పించాలని, టమోట, మామిడి, జామ పంటల్లో ఈగ నివారణకు పరిష్కారం చూపాలని తదితర ప్రతిపాదనలను, రైతు సంఘాల ప్రతినిధులు ప్రస్తావించారు. ఈ సందర్భంగా అనంతపురం ఎంపి అంబికా లక్ష్మినారాయణ మాట్లాడుతూ.. రాయలసీమ హబ్ ద్వారా అనంతపురం జిల్లాలో ఉద్యాన పంటల విస్తీర్ణాన్ని, దిగుబడిని పెంచేందుకు మంచి మార్కెట్ సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఇతర దేశాల సాంకేతికతను రైతులకు అందించి వారి జీవితాల్లో వెలుగు చూపేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తన ప్రసంగంలో ఉద్యాన రైతులకు అవసరమైన అన్నిరాయితీ పథకాలు అమలు పరిచే విధంగా వాటికి అవసరమైన అధిక బడ్జెట్‌ను ప్రభుత్వం కేటాయించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఎపి ఎంఐపి అడిషనల్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. రైతులకు కొత్త పంటలపై పరిశోధనలు జరుగుతోందని, ఇప్పుడు కొత్త పంటలకు సంబంధించి, యాపిల్, లంగాన్, మకాడేమియా, అవకాడో వంటి వాటిని ప్రోత్సహించే విధంగా ప్రోత్సాహకాలు ఇవ్వమని ఆయన తెలియజేశారు. అడిషనల్ డైరెక్టర్ హరినాథ్‌రెడ్డితోపాటు ముఖ్యులు కెఎస్.రాజు, ఫకృతి వనం ఫౌండర్ ప్రసాద్, శంకర్ మానే, శంకర్‌నాయక్, కెఎస్.రవి పాల్గొన్నారు.

భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పర్యటనకు సర్వం సిద్ధం

- నేడు సెంట్రల్ యూనివర్సిటీకి రాక
- ఇప్పటికే పుట్టపర్తికి చేరుకున్న రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్
- నేడు మంత్రి నారాలోకేష్, మంత్రి పయ్యావుల కేశవ్ రాక

రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్

మంత్రి నారాలోకేష్

మంత్రి పయ్యావుల కేశవ్

అనంతపురం, జూన్ 30 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం జిల్లా బుక్కరాయ సముద్రం మండలం జంతలూరు వద్ద ఏర్పాటు చేసిన సెంట్రల్ యూనివర్సిటీ మొదటి స్నాతకోత్సవంలో భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ముఖ్య అతిథిగా పాల్గొననున్నారు. బుధవారం జరిగే భారత రాష్ట్ర పర్యటనకు అధికార యంత్రాంగం సర్వం సిద్ధం చేసింది. ఈ స్నాతకోత్సవానికి భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము బుధవారం వస్తున్న నేపథ్యంలో భారత రాష్ట్రపతికి సెంట్రల్ యూనివర్సిటీ వద్ద రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్, రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి, ఐటి, ఎలక్ట్రానిక్స్ కమ్యునికేషన్ మంత్రి నారాలోకేష్, రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నుల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, కేంద్ర విశ్వవిద్యాల యం ఉపకులపతి ఆచార్య ఎస్ఎ కోరి స్వాగతం పలకనున్నారు. ఈ నేపథ్యంలో భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము బుధవారం ఉదయం 9:30 గంటలకు కర్ణాటకలోని బెంగళూరు ఆర్ఎల్ విమానాశ్రయం నుంచి బయల్దేరి హెలీ క్యాప్టర్ ద్వారా అనంతపురం జిల్లాలోని కేంద్ర విశ్వవిద్యాలయం హెలీప్యాడ్ వద్దకు 10:30 గంటలకు చేరుకుంటారు. హెలీ ప్యాడ్ వద్ద నుంచి సెంట్రల్ యూనివర్సిటీకి రాష్ట్రపతి చేరుకుని ఉదయం 11 నుంచి 12 గంటల మధ్యలో స్నాతకోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొంటారు. మధ్యాహ్నం 12:10 గంటలకు సెంట్రల్ యూనివ ర్సిటీ వద్ద నుంచి హెలీక్యాప్టర్‌లో బయల్దేరి బెంగళూరు కెంపేగౌడ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకుంటారని అధికార వర్గాలు తెలిపాయి.ఇదిలా ఉండగా భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు స్వాగతం పలికేందు కు రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ మంగళవా రం సాయంత్రం విశాఖ పట్నంలో బయల్దేరి సాయంత్రం పుట్టపర్తిలోని ఎయిర్ పోర్టుకు చేరుకున్నారు. రాత్రికి పుట్టపర్తిలోనే ప్రశాంతి నిలయంలోని శ్రీనివాస గెస్ట్ హౌస్‌లో బస చేశారు. బుధవారం ఉదయం 8:50 గంటలకు రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ పుట్టపర్తి నుంచి రోడ్డు మార్గాన బయల్దేరి సెంట్రల్ యూనివర్సిటీకి చేరుకుని రాష్ట్ర పతికి స్వాగతం పలక నున్నారు. ఇదే సమయంలో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారాలోకేష్ కూడా భారత రాష్ట్రపతి కార్యక్రమంలో పాల్గొనేందుకు బుధవారం ఉదయం 6:30 గంటలకు గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం ఉండవల్లి నుంచి బయల్దేరి విజయవాడ విమానాశ్రమం చేరుకుంటారు. విజయవాడ విమానాశ్రయం నుంచి 7:20 గంటలకు బయల్దేరి పుట్టపర్తి ఎయిర్ పోర్టుకు 8:00 గంటలకు చేరుకుంటారు. అక్కడి నుంచి రోడ్డు మార్గాన బయల్దేరి 10:00గంటలకు సెంట్రల్ యూనివర్సిటీకి చేరుకుని భారత రాష్ట్రపతికి స్వాగతం పలికి స్నాతకోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు. బుధవారం మధ్యాహ్నం 12:30 గంటలకు సెంట్రల్ యూనివర్సిటీ నుంచి మంత్రి నారాలోకేష్ బయల్దేరి మధ్యాహ్నం 2:30 గంటలకు పుట్టపర్తి ఎయిర్ పోర్టుకు చేరుకుంటారు. మధ్యాహ్నం 2:40 గంటలకు పుట్టపర్తి ఎయిర్ పోర్టు నుంచి బయల్దేరి తిరుపతికి మంత్రి నారాలోకేష్ చేరుకుంటారని ఒక ప్రకటనలో జిల్లా కలెక్టర్ ఆనంద్ తెలిపారు. ఈ విధంగా బుక్కరాయసముద్రం మండలం జంతలూరు వద్ద బుధవారం జరిగే స్నాత కోతసవ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఆనంద్, జిల్లా ఎస్పీ జగదీష్ తదితర అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. భారత రాష్ట్రపతి పర్యటన ఏర్పాట్లకు సంబంధించి మంగళవారం జరిగే కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ బి.విష్ణుచరణ్, అసిస్టెంట్ కలెక్టర్ సుయాస్‌కుమార్, తాడిపత్రి ఏఎస్పి రోహిత్‌కుమార్ చౌదరి, అడ్మిన్ ఏఎస్పి నాగభూషణం, ఏఆర్ అడిషనల్ ఎస్పి ఇలియాజ్‌బాషా, జిల్లా ఫారెస్ట్ సెటిల్ మెంట్ అధికారి జి.రామకృష్ణరెడ్డి, ఆర్డిఓలు రామ్మోహన్, వసంతబాబు తదితర అధికారులు పాల్గొన్నారు.

సెంట్రల్ యూనివర్సిటీ వద్ద భారత రాష్ట్రపతి పర్యటనా ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న జిల్లా అధికారుల దృశ్యాలు

మే 24 నుండి సెలవులో డీఈఓ ప్రసాద్ బాబు

- జూన్ 30 తో ముగిసిన సెలవు - మళ్లీ జూలై 1 నుండి 15 వరకు సెలవు పొడిగింపు

- డీఈఓ లేక ఆగిన కీలక ఫైల్స్ - జూన్ 12 నుండి ప్రారంభమైన నూతన విద్యా సంవత్సరం

- తెలిసినా పట్టించుకోని విద్యాశాఖ ఉన్నతాధికారులు - నేడు జిల్లాకు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాక

అనంతపురం న్యూటౌన్, జూన్ 30 ప్రభాతవార్త

ప్రతి ప్రభుత్వ జిల్లా శాఖకు ఆ శాఖ జిల్లా అధికారే పెద్ద దిక్కు.అలాంటి పెద్దదిక్కు జిల్లా విద్యాశాఖకు లేరు. ఉన్న పెద్ద దిక్కు (డీఈఓ) మే 24 నుండి సెలవు పై వెళ్లారు. ఇతర అధికారులకు జిల్లా విద్యాశాఖ అధికారిగా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించకపోవడంతో అప్పటినుండి పదుల సంఖ్యలో కీలక ఫైల్స్ ఆగిపోయాయి. తాజాగా నూతన విద్యా సంవత్సరం కూడా ప్రారంభమైంది. ఈ విషయం ఆ శాఖ రాష్ట్ర విద్యాశాఖ ఉన్నతాధికారులకు తెలిసినప్పటికీ కూడా పట్టించుకోకపోవడం గమనార్హం.అనంతపురం జిల్లా విద్యాశాఖ అధికారిగా పనిచేస్తున్న ఎం. ప్రసాద్ బాబు అనారోగ్య సమస్యలు, ఇతర చెప్పుకోలేని కారణాలతో మొదట మే 24వ తేదీ నుండి జూన్ 12వ తేదీ వరకు సెలవు పెట్టారు. దీంతో అనంతపురం డిప్యూటీ డీఈఓ (ఎఫ్ఎసి)గా పనిచేస్తున్న విడపనకల్లు ఎంఈఓ1 శ్రీనివాసరావుకు ఇన్చార్జి డీఈఓ గా బాధ్యతలు అప్పగిస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. అయితే జిల్లా విద్యాశాఖ అధికారి సెలవు ముగిసిన తర్వాత కూడా జాయిన్ కాలేదు. తిరిగి రెండోసారి తన సెలవును జూన్ 13 నుండి 23వ తేదీ వరకు పొడిగించారు. ఆ తర్వాత కూడా జాయిన్ కాలేదు. తిరిగి మూడోసారి కేంద్ర కేంద్రంలో రూమ్ ఖాళీ చేసి తన సెలవును జూన్ 24 నుండి 30 తేదీ వరకు సెలవు

పొడిగించారు. ఆ సెలవులు కూడా మంగళవారంతో ముగిశాయి. కానీ ఆయన జాయిన్ కాలేదు. ఆయన మంగళవారం పర్యవేక్షకులు ఆదినారాయణ పదవీ విరమణ సన్మాన కార్యక్రమానికి హాజరయ్యారు. చాలామంది డీఈఓ జాయిన్ అవుతారేమో అని భావించారు. కానీ ఆయన ఇక డీఈఓ గా జాయిన్ కాకూడదని గట్టి నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఎవరైనా కొత్త డీఈఓ వస్తే తర్వాత తాను ఏడిగా నిర్ణయం తీసుకున్నారు. అందులో భాగంగానే ఆయన తిరిగి మళ్లీ నాలుగో సారి జూలై 1 నుండి 15 వరకు సెలవు పొడిగిస్తూ లెటర్ ను అనంతపురం జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో అందజేశారు. ఈ విషయం రాష్ట్ర విద్యాశాఖ ఉన్నతాధికారులకు కూడా తెలుసు. ఉన్న రెగ్యులర్ డీఈఓ ఇలా దాదాపు రెండు నెలలుగా జాయిన్ కాకుండా సెలవు పొడిగిస్తూనే ఉన్నారు. మరొక అధికారికి జిల్లా విద్యాశాఖ అధికారిగా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించకపోవడంతో జిల్లా విద్యాశాఖ కార్యాలయం, సమగ్ర శిక్ష కార్యాలయంలోపదుల సంఖ్యలోని కీలక ఫైల్స్ అన్ని ఆగిపోయాయి. **నూతన విద్యా సంవత్సరం ప్రారంభం : 2026** 27 నూతన విద్యా సంవత్సరం జూన్ 12 నుండి ప్రారంభమైంది. తాజాగా ఉద్యోగుల లోకల్, నాన్ లోకల్ సీనియర్ జాబితా తయారు, టీచర్ల సర్దుబాటు ప్రక్రియ, విద్యాశాఖ పథకాలు, కార్యక్రమాలు అమలు అవుతున్నాయి. వీటిని నిత్యం పర్యవేక్షణ చేయాల్సిన బాధ్యత జిల్లా విద్యాశాఖ అధికారిదే. దాదాపు రెండు నెలలుగా రెగ్యులర్ జిల్లా విద్యాశాఖ అధికారి లేకపోవడంతో కీలక ఫైల్స్ ఆగిపోయాయి. **డీఈఓ పోస్టు కు పలువురు ప్రయత్నాలు :** మే 24 నుండి జిల్లా విద్యాశాఖ అధికారి పోస్టు ఖాళీగా ఉండడంతో ఆ పోస్ట్ కోసం పలువురు అధికారులు ప్రయత్నాలు చేస్తున్నట్లు ఆ శాఖలో తీవ్ర చర్చ జరుగుతుంది. జూలై 5 తర్వాత ఉద్యోగుల బదిలీలు, పోస్టింగులు నిలిచిపోనున్నాయి. దీంతో అప్పటిలోపు ఎవరో ఒకరిని జిల్లా విద్యాశాఖ అధికారిగా నియామించనున్నట్లు తెలిసింది. అందులో కర్నూలు జిల్లా డైట్ కళాశాలలో పనిచేస్తున్న లెక్చరర్ అయూబ్ ఖాన్, శ్రీ సత్యసాయి జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ఏడి గా పనిచేస్తున్న లాజర్, కర్నూలు జిల్లా డైట్ కళాశాల ప్రిన్సిపల్, కర్నూలు జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో పనిచేస్తున్న ఏడి సుధాకర్ రెడ్డి, వైజాగ్ జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో పనిచేస్తున్న ఒక ఏడి ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. అయితే డీఈఓ గా ఎవరికి బాధ్యతలు అప్పగిస్తారన్నది వేచి చూడాల్సిందే.

నేడు విద్యాశాఖ మంత్రి రాక : రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బుధవారం అనంతపురం కు వస్తున్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి పోస్ట్ ఖాళీగా ఉండటంపై మంత్రి స్పందిస్తారని ఆ శాఖ ఉద్యోగులతో పాటు ఉపాధ్యాయులు ఆశిస్తున్నారు.

జీవీఎంకే ఎలైట్ నీట్ కోచింగ్ కోసం అడ్మిషన్లు ప్రారంభం

4 >>>

ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చంద్రశేఖర్ సేవలు మరువలేనివి

అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లి ఆదరణ పొందాలి.. ఎమ్మెల్యే కాలవ

02ATP27.qxd:02ATP27.qxd 01/07/26 10:28 PM Page 1

కంబదూరులో ఖేత్ బచావో అభియాన్ కార్యక్రమం

మాట్లాడుతున్న జిల్లా వనరుల కేంద్రం అధికారి రుమాన భేగం

కంబదూరు, జూన్ 30 ,ప్రభాతవార్త

భారత ప్రభుత్వ వ్యవసాయ మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో మంగళవారం కంబదూరు గ్రామ రైతు భరోసా కేంద్రంలో ఖేత్ బచావో అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా వనరుల కేంద్రం, అనంతపురానికి చెందిన కె. రుమానా బేగం రైతులకు భూసార పరిరక్షణపై అవగాహన కల్పించారు. రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి సేంద్రియ ఎరువులు ఉపయోగించడం ద్వారా భూమి సారాన్ని కాపాడవచ్చని తెలిపారు. భూసార పరీక్షల ప్రాముఖ్యత, పరీక్షల ఫలితాలకు అనుగుణంగా ఎరువుల వినియోగం, జీవన ఎరువుల వాడకం పెంచాల్సిన అవసరాన్ని వివరించారు. అలాగే విత్తన శుద్ధి, అంతర పంటల సాగు, ఎల్‌నినో పరిస్థితుల్లో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అనుసరించాల్సిన సూచనలు వివరించారు.ట్రాక్టర్ నగర్, గార్లదిన్నె సంస్థకు చెందిన ఈ. భాస్కర్ వివిధ రకాల వ్యవసాయ యంత్రాలు, పనిముట్ల వినియోగం, వాటి నిర్వహణలో తీసుకోవాల్సిన మెలకువలు, రైతులకు అందుబాటులో ఉన్న వివిధ శిక్షణా కోర్సుల గురించి వివరించారు. అనంతరం వన్నూరమ్మ ప్రకృతి వ్యవసాయం ప్రాముఖ్యతను వివరించారు.ఈ కార్యక్రమంలో ఏఈవో, డీఆర్‌సీ అలేఖ్య, ఏఈవో మల్లికార్జున, వీఏఏ జె. మోనికతో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

సార్ కార్యక్రమం ను వేగవంతం చేయండి -తాసిల్దార్

బ్రహ్మసముద్రం, జూన్ 30 ప్రభాతవార్త

ఎన్నికల ప్రధాన అధికారి ఆంధ్రప్రదేశ్ వారి ఆదేశాల మేరకు మరియు శ్రీ యుత జిల్లా ఎన్నికల అధికారిమరియు జిల్లా కలెక్టర్ అనంతపుర్ర ఆదేశాల మేరకు సర్ 2026స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ లోభాగంగా బ్రహ్మాసముద్రం మండలం నందు ఓటరుల సంఖ్య 35.259.ఉన్నారు. ఓటర్లకు బి యల్ ఓలాద్వారా బియల్ఏ సహాకారంతో ఎన్యుమారెన్స్ ఫారం (ఇ యఫ్)ఓటర్లకు 34537ఎన్యుమారెన్స్ ఫారం(ఇ యఫ్)ఓటరులకు పంపిణి చేయడం జరిగిందని కావునప్రతి పోలింగ్ స్టేషన్‌వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయడం జరిగిందని ఇయఫ్‌ఫారం ఇవ్వనిఓటరులు మీయొక్క పోలింగ్ కేంద్రమునకు సంబంధించి బియల్ఓకు అందచేయ వలయును ఇయఫ్‌ఫారంపూరించే సమయములో ఎమయినాసందేశాలు ఉన్నయెడల బియల్ ఓ./, బియల్ఏలు సహకరించ గలరు. కావున ఓటర్లు అందరు సర్ కార్యక్రమమును బిఎల్ఓ. లతో సహా రాజకీయనాయ పార్టీ నాయకులు కలిసికట్టుగా సార్ కార్యక్రమంలో వేగంగా విజయవంతంగా పూర్తి చేయాలని తెలిపారు.

ఎల్లప్ప పార్థివ దేహానికి నివాళులర్పించిన పాలబండ్ల శ్రీరాములు

మృతుని కుటుంబ సభ్యులకు 10000 వేలు ఆర్థిక సహాయం అందజేత

నివాళులర్పిస్తున్న కన్వీనర్

బ్రహ్మసముద్రం , జూన్ 30 ప్రభాతవార్త

మండలపరిధిలోని బొబ్బర్లపల్లి గ్రామానికి చెందిన ఎల్లప్ప అనారోగ్యంతో మృతి చెందడం పట్ల కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు సంతాపం వ్యక్తం చేస్తూ ఎల్లప్ప మరణ వార్త తెలుసుకున్న ఎమ్మెల్యే వెంటనే స్పందించి, బాధిత కుటుంబాన్ని పరామర్శించాలని పార్టీ శ్రేణులను ఆదేశించారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు టీడీపీమండలకన్వీనర్ పాలబండ్ల శ్రీరాములు మంగళవారం బొబ్బర్ల పల్లి గ్రామాన్ని సందర్శించారు. ఎల్లప్ప పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఆత్మకుశాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు తరపున బాధిత కుటుంబానికి అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం 10000/నగదును తక్షణ ఆర్థిక సాయంగా అందజేశారు. నియోజకవర్గ ప్రజలకు ఏకష్టంవచ్చినా అండగాఉంటామని, పార్టీ కార్యకర్తలు, నాయకులు ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలుస్తారని ఈ సందర్భంగా పాలబండ్ల శ్రీరాములు పేర్కొన్నారు. కష్టకాలంలో తమను ఆదుకున్న టీడీపీ మండల కన్వీనర్ కు మృతుని కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

కుల వివక్షతను రూపుమాపాలంటే విద్య సరైన మార్గం

మాట్లాడుతున్న వెంకటరమణ

రాయదుర్గం జూన్ 30 ప్రభాతవార్త

కుల వివక్షతను రూపుమాపాలంటే విద్య ఒక్కటే సరైన మార్గం అని జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ సభ్యుడు బి వెంకటరమణ సూచించారు రాయదుర్గం మండలం నాగిరెడ్డిపల్లి గ్రామంలో మంగళవారం పౌర హక్కుల దినోత్సవం రెవెన్యూ అధికారులు నిర్వహించారు ఈ కార్యక్రమానికి హాజరైన బాబు మాట్లాడుతూ మనకు స్వతంత్రం సిద్ధించి 79 సంవత్సరాలు అయినప్పటికీ నేటికీ చాలా గ్రామాల్లో ఎస్సీ ఎస్టీలు ద్వితీయ శ్రేణి పౌరులుగా పరిగణింపబడటం కడు శోచనీయమని రాజ్యాంగంలోని ఆర్టికల్ 17 ప్రకారం అంటరానితనం నిర్మూలించడం జరిగిందని అలాగే ఆర్టికల్ 19 ప్రకారం సమాన పౌర హక్కులు ఉన్నప్పటికీ అమలులో లోపాల వల్ల చాలా గ్రామాల్లో దేవాలయాల్లో ప్రవేశం లేకపోవడం హోటల్లో వివక్షత చూపడం మొదలైనవి ఇప్పటికి కొనసాగుతూనే ఉన్నాయని ఎస్సీ ఎస్టీలకు రక్షణ కవచంలా ఉపయోగపడేటువంటి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం వచ్చి 37 సంవత్సరాల అయినప్పటికీ చాలామంది ఎస్సీ ఎస్టీ సోదరులలో చట్టం పట్ల సరైనటువంటి అవగాహన లేకపోవడం వల్ల సమాజంలో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చట్టాలపై అవగాహన పెంపొందించుకొని తమ హక్కులకు భంగం కలగకుండా ప్రశ్నించి హక్కులు సాధించుకునేందుకు సిద్ధం కావాలే తప్ప మరో మార్గం లేదన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ శ్యామ్ వీఆర్వో హరి కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

గాయపడిన వ్యక్తి మృతి

గుత్తి, జూన్ 30 ప్రభాతవార్త

రోడ్డుప్రమాదంలో తీవ్రంగాగాయపడి బెంగళూరు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గుర్రప్పాడు శ్రీనివాసులు (55) అనే వ్యక్తి మంగళవారం తెల్లవారుజామున మృతి చెందాడు. ఆయన సోమవారం రైల్వే కేంద్రీయ విద్యాలయం సమీపంలో రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. ఆయన మృతి పట్ల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

శ్రీనివాసులు (ఫైల్‌ఫోటో)

కత్తితో దాడి చేసిన ముద్దాయికి మూడేళ్ల శిక్ష, రూ. 20 వేల జరిమానా

హిందూపురం జూన్ 30 ప్రభాతవార్త

హిందూపురం మండలం సంతేబిదనూరు గ్రామానికి చెందిన సురేష్ కు మూడు సంవత్సరాలు కఠిన కారాగార శిక్ష 20వేల రూపాయలు జరిమానా వేధిస్తూ హిందూపురం సెషన్స్ కోర్టు న్యాయమూర్తి తీర్పు వెలువరించారు. కేసుకు సంబంధించి వివరాలు ఇలా హిందూపురం మండలం సందేబిదనూరు గ్రామానికి చెందిన సురేష్ అలియాస్ సూరి అదే గ్రామానికి చెందిన చంద్రశేఖర్ అనే వ్యక్తితో తన భార్య అక్రమ సంబంధం పెట్టుకుందని అనుమానంతో చంద్రశేఖర్ పై 2023 జూన్ 16న కత్తితో దాడి చేసి గాయ పరిచాడు. బాధితుడిని స్థానికులు వెంటనే హిందూపురం ప్రభుత్వాసుపత్రికి తరలించి అక్కడ నుంచి మెరుగైన వైద్యం కోసం బెంగళూరుకు తరలించి చికిత్స అందించారు. అయితే ఘటనపై హిందూపురం రూరల్ పోలీస్ స్టేషన్లో బాధితుడి తల్లి పార్వతమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. దీనిపై మూడు సంవత్సరాల తర్వాత మంగళవారం హిందూపురం సెషన్స్ కోర్టు న్యాయమూర్తి సాక్షాధారాలను విచారించిన అనంతరం ముద్దాయికి మూడు సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు 20వేల రూపాయల జరిమానా విధించారు. ఈ కేసులో సమర్థవంతంగా దర్యాప్తు నిర్వహించి న్యాయస్థానం ముందు బలమైన సాక్షాదారాలు సమర్పించేందుకు కృషిచేసిన దర్యాప్తు అధికారులు సిఐ ఆంజనేయులు, ఎస్సై ఆజాద్ భాష, కోర్టు పర్యవేక్షణ విభాగం హెడ్ కానిస్టేబుల్ శ్రీరాములను సత్యసాయి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ అభినందించారు.

అధిక దిగుబడిపై రైతులకు అవగాహన

పాలంబడి కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సురేంద్రనాయక్

హిందూపురం టౌన్ జూన్ 30 ప్రభాతవార్త

మొక్కజొన్న పంట అధిక దిగుబడిపై మంగళవారం హిందూపురం మండలం కెరికెర గ్రామ పంచాయతీ అప్పలకుంట గ్రామంలో మండల వ్యవసాయ అధికారి సురేంద్రనాయక్ పొలంబడి కార్యక్రమంలో భాగంగా రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి సురేంద్రనాయక్ మాట్లాడుతూ తక్కువ పెట్టుబడితో నాణ్యమైన అధిక దిగుబడి సాధించే దిశగా రైతులకు సూచనలు తెలియజేశారు. తక్కువ పెట్టుబడి అధిక దిగుబడి పై అవగాహన కల్పించడమే పొలంబడి కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని అన్నారు. అదేవిధంగా సమగ్ర పంటల యాజమాన్య పద్ధతిలో భాగంగా మొక్కజొన్న విత్తనానికి ట్రైకోడెర్మావిరిడి విత్తన శుద్ధి మందులతో విత్తన శుద్ధి చేయించి రైతు నాగరాజు పొలంలో విత్తనాలు విత్తడం జరిగింది అన్నారు. భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా రైతులు ఎరువుల వాడకంపై అవగాహన కల్పించామని ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఒ, రైతు సేవ కేంద్రం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

ఆవాస్ ప్లస్ గ్రామ సభలను విజయవంతం చేయండి - హౌసింగ్ ఏఈ ప్రసాద్

శెట్టూరు, 30 జూన్ ప్రభాతవార్త

గ్రామ సభకు హాజరైన ప్రజలు

మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో ఆవాస్ ప్లస్ (పిఎం ఏవైజి) 2024 గ్రామ సభలను విజయవంతం చేయాలని తహసీల్దార్ ఈశ్వరమ్మ హౌసింగ్ ఏఈ ప్రసాద్ కోరారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, ఆవాస్ ప్లస్ సర్వేలో నమోదైన లబ్ధిదారుల అర్హత, అనర్హతలను పరిశీలించి తుది జాబితా రూపొందించేందుకు జూన్ 30నుంచి జూలై5, 2026వరకు గ్రామసభలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ గ్రామ సభలలో సర్వేలో నమోదైన అర్హులు, అనర్హుల జాబితాలను గ్రామప్రజల సమక్షంలో చదివివినిపించి, అభ్యంతరాలు మరియు సూచనలు స్వీకరించనున్నారు. అనంతరం ప్రభుత్వమార్గదర్శకాల ప్రకారం తుది సిఫార్సులు సిద్ధంచేయబడతాయి. ఈసందర్భంగా ఆయాగ్రామాల ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, సంబంధిత అధికారులు, ప్రజలు తమ గ్రామానికి కేటాయించిన తేదీన తప్పనిసరిగా గ్రామ సభలకు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని హౌసింగ్ ఏఈ ప్రసాద్ విజ్ఞప్తి చేశారు.

పట్టణంలో పట్టపగలు వృద్ధురాలి దారుణ హత్య

నగలు, నగదు కోసమే హత్య చేశారా..?

పలు కోణాల్లో దర్యాప్తు చేస్తున్న పోలీసులు

కళ్యాణదుర్గం, జూన్ 30 ప్రభాతవార్త:

హత్యకు గురైన వృద్ధురాలు

పట్టణంలో మంగళవారం పట్టపగలు జరిగిన ఓ వృద్ధురాలి హత్య స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. వడ్డే కాలనీలో నివాసం ఉంటున్న వడ్డే లక్ష్మీదేవి (74) తన ఇంట్లో ఒంటరిగా ఉండగా గుర్తుతెలియని వ్యక్తులు ఇంట్లోకి ప్రవేశించి కత్తితో దాడి చేసి హత్య చేసిన ఘటన ప్రజలను దిగ్భ్రాంతికి గురిచేసింది. స్థానికుల సమాచారం మేరకు, మంగళవారం మధ్యాహ్నం సుమారు 1.30 గంటల సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు బయటకు వెళ్లిన సమయంలో ఇంట్లో లక్ష్మీదేవి ఒక్కరే ఉన్న విషయాన్ని గమనించిన దుండగులు పథకం ప్రకారం ఇంట్లోకి ప్రవేశించి ఆమెపై దాడి చేసినట్లు ప్రాథమికంగా భావిస్తున్నారు. హత్య అనంతరం వృద్ధురాలి మెడలో ఉన్న బంగారుగొలుసు, చెవికమ్మలు, అలాగే ఇంట్లో ఉన్న నగదు కనిపించకపోవడంతో దోపిడీ లక్ష్యంగానే ఈహత్య జరిగిఉండవచ్చనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అయితే హత్యకు గల అసలు కారణం ఏమిటన్నది ఇంకా స్పష్టత రాలేదని పోలీసులు తెలిపారు. మృతురాలికి ఒక కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కుమారుడు బేల్దారి పనులు చేస్తుండగా, కుమార్తెల కుటుంబాలు వేర్వేరుగా నివసిస్తున్నట్లు స్థానికులు తెలిపారు. కుటుంబ సభ్యులు బయటకు వెళ్లిన సమయాన్ని ఆసరాగా చేసుకుని దుండగులు ఈ నేరానికి పాల్పడి ఉండవచ్చని భావిస్తున్నారు. సంఘటన సమాచారం అందుకున్న వెంటనే స్థానిక సర్కిల్ ఇన్‌స్పెక్టర్ హరిప్రసాద్ సిబ్బందితో కలిసి ఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఆధారాలను సేకరించి, పలు కోణాల్లో కేసును దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. పరిసర ప్రాంతాలను పరిశీలించడంతో పాటు అనుమానితుల కదలికలపై ఆరా తీస్తున్నారు. పట్టపగలు జరిగిన ఈ హత్యతో వడ్డే కాలనీలో విషాద ఛాయలు అలుముకున్నాయి. నిందితులను త్వరగా గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు పోలీసులను కోరుతున్నారు.

కళ్యాణదుర్గం వడ్డే కాలనీ వృద్ధురాలి నివాసం వద్ద దర్యాప్తు చేపట్టిన పోలీసులు

కంచుకోట ను బద్దలు కొట్టాలి

జగన్ ను కల్సిన దీపికా వేణు

హిందూపురం జూన్ 30 ప్రభాతవార్త

జగన్ తో దీపికా దంపతులు

హిందూపురంలో టిడిపి కంచుకోట ను బద్దలు కొట్టి వైసిపి జెండా ఎగరవేయాలని ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి హిందూపురం అసెంబ్లీ ఇన్చార్జ్ దీపిక వేణు రెడ్డికి స్పష్టం చేశారు. తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో మంగళవారం పార్టీఅధ్యక్షునితో మర్యాదపూర్వకంగా దీపికదంపతులు కలిసిమాట్లాడారు. ఈ సందర్భంగా నియోజకవర్గానికి సంబంధించి పార్టీ వ్యవహారాలను వివరించినట్లు తెలిసింది. కూటమి రెండేళ్ల పాలనకు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన ఆందోళన కార్యక్రమంలో హిందూపురం నందు ప్రోగ్రాం బాగా చేశారని జగన్ అభినందించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.

గురువు వృత్తికి వన్నెతెచ్చిన గురురాజారావు

ఘనంగా పదవీ విరమణ

హిందూపురం జూన్ 30 ప్రభాతవార్త

ప్రసంగిస్తున్న గురు రాజారావు

ఉమా గురురాజారావును సత్కరిస్తున్న దృశ్యం

సమాజంలో గురువు వృత్తికి ఉన్న గౌరవాన్ని గురు రాజారావు తన పనితీరుతో మరింత కీర్తి ప్రతిష్టలు తెచ్చారని వక్తలు కొనియాడారు. మంగళవారం పరిగి మండల పరిధిలో నిమోదా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయునిగా 9 సంవత్సరాల పాటు పనిచేసిన కరణం గురురాజారావు పదవీ విరమణ గావించగా.. ఈ సందర్భంగా హెచ్ఎం ఉమాదేవి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమం ఘనంగా జరిగింది. దాదాపు 37 సంవత్సరాలు అంకిత భావంతో ఉపాధ్యాయ వృత్తిలో పనిచేస్తూ అందరి మన్న నలను గురురాజారావు పొందడం ఎంతో గర్వ కారణమని కొనియాడారు. అటు ఎపిటియఫ్ నేతగా... ఇటు ఉత్తమ ఉపాధ్యాయునిగా పనిచేసిన ప్రతి చోటా ఆయన ఎంతో మంచి పేరు సంపాదించారని ప్రశంసించారు. గురురాజారావు శిష్యులు ఎంతో మంది ఉన్నత ఉద్యోగాల్లో ఉంటూ తరచూ వారు తమ గురువు గురురాజారావును కలుస్తూ ఆశీస్సులు తీసుకుంటుండడం ఎంతో స్ఫూర్తి దాయకమన్నారు. అయన తండ్రి దివంగత సుబ్బారావు తరహాలోనే అటు ఉపాధ్యాయునిగా ఇటు యూనియన్‌నేతగా పేరు సాధించారని కొనియాడారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లాలనుండి వివిధయూనియన్ సంఘాల నేతలు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి సన్మానించారు. ఈకార్యక్రమంలో పరిగి, లేపాక్షి, హిందూపురం మండలాల విద్యాశాఖ అధికారులు లక్ష్మీదేవి, శేషాచలం, నాగరాజు నాయక్, కుళ్లాయప్ప, గంగప్ప, ప్రకాష్, రిటైర్డ్ డివిజనల్ విద్యాశాఖ అధికారి నాగభూషణం, ఎపిఎఫ్ నేతలు కోనంకి అశోక్ కుమార్, రఘు రామిరెడ్డి, కోడూరు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు కన్నీటి పర్వంతమయ్యారు. తన 37 ఏళ్ల విధి నిర్వహణలో ప్రతి చోట ఉపాధ్యాయులు ఎంతో సహకరించారని గురు రాజా రావు కృతజ్ఞతలు తెలిపారు.

మండల అభివృద్ధికి అందరి సహకారం అవసరం - ఎంపిపి పురుషోత్తంరెడ్డి

చిలమత్తూరు, జూన్ 30 ప్రభాతవార్త

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి పురుషోత్తంరెడ్డి

చిలమత్తూరు మండల అభివృద్ధికి అందరి సహకారం అవసరమని ఎంపిపి పురుషోత్తంరెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో మంగళవారం సాధారణ సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి పురుషోత్తంరెడ్డి మాట్లాడుతూ మండలంలోని వీరాపురం పంచాయతీలోని వెంకటాపురం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో తరగతి గదులు పడిపోయే స్థితిలో వున్నాయని ఆయన అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. 2026-27 విద్యాసంవత్సరానికి సంబంధించి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరిగిందన్నారు. నూతన భవనం నిర్మించే చోట కొందరు ఆ స్థలం తమదంటూ కోర్టుకు వెళ్లారని కోర్టు కేసు నేపథ్యంలో విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రస్తుతం వేరుశనగ పంట సాగుచేయడానికి సీజన్ మొదలు కావడంతో రైతులు విత్తనాలు సాగుచేయవచ్చని మండల వ్యవసాయాధికారిణి కవితారాణి తెలియచేశారు. మొరసనపల్లి ప్రాథమిక పాఠశాల మీదుగా విద్యుత్ తీగలు వెళుతున్నాయని వాటికి పక్కకు మార్చాలని పంచాయతీ కార్యదర్శి చంద్రిక ట్రాన్స్‌కో ఏఇ నారాయణస్వామి దృష్టికి తీసుకొచ్చారు. ప్రస్తుతం పాఠశాలలు ప్రారంభం కావడంతో విద్యార్థులు తిరుగుతుంటారన్నారు. ఇందుకు ప్రతిపాదనలు తయారు చేసి ఇస్తే వాటిని పక్కకు తొలగిస్తామని ఏఇ పేర్కొన్నారు. అదేవిధంగా చిలమత్తూరు బిసి కాలనీ, కోడూరు గ్రామంలో ఇళ్లపై విద్యుత్ తీగలు వెళ్లాయని వాటిని పక్కకు మార్చాలని ఎంపిటిసిలు రాఘవేంద్రారెడ్డి, మంజునాథరెడ్డిలు తెలిపారు. ఆయా ఇళ్ల యజమానులు నగదు డిడి రూపంలో చెల్లిస్తే విద్యుత్ తీగలను తొలగిస్తామని ఏఇ తెలిపారు. బిఎల్ఒలు ఇంటింటికి తిరగకుండా ఒకచోట కూర్చుని అందరిని అక్కడికి రమ్మంటున్నారని అలా కాకుండా ఇంటింటికి వెళ్లేలా చూడాలని ఎంపిపి అధికారులకు సూచించారు. నూతనంగా వేస్తున్న రోడ్డు (గ్రేస్‌ఫీల్డ్ హైవే)కు ఇరువైపులా విద్యుత్ స్తంభాలను తొలగించకుండా అలాగే వదిలేశారని వైస్ ఎంపిపి బయప్ప ట్రాన్స్‌కో ఏఇ దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం పలు అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో ఎంపిటిసిలు కవిత, ఆదినారాయణ, కవిత, సన్నాంహుసేనా, తదితరులు పాల్గొన్నారు.

పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయులు ఘనంగా సన్మానం

బెళుగుప్ప జూన్ 30ప్రభాత వార్త

సన్మానం చేస్తున్న దృశ్యం

విద్యాసేవకు గౌరవం.. పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయులకు తిశిగినీ 1938 సన్మానం నేడు బెలుగుప్ప మండలంలోని లీశిశిళీ శీర్పి ప్రధానోపాధ్యాయులు శ్రీ వి.వి. సుబ్బారెడ్డి .. జడ్.పి. హెచ్.ఎన్ తగువర్తి సోషల్ స్టడీస్ ఉపాధ్యాయులు శ్రీ ఫణీంద్ర నాథ రావు జడ్.పి.హెచ్.ఎస్ అంకంపల్లి పాఠశాల బయాలజీ ఉపాధ్యాయులు శ్రీ సుధాకర్ రెడ్డి ఉద్యోగ విరమణ సందర్భంగా నిర్వహించిన సన్మాన కార్యక్రమాల్లో తిశిగినీ 1938 ఫెడరేషన్ పక్షాన రాష్ట్ర కార్యదర్శి ఆర్. శ్రీనివాస్ నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు వజీర్ భాష, బెలుగుప్ప మండల గౌరవ అధ్యక్షులు సూర్యనారాయణ, మండల అధ్యక్షులు మారెన్న, మండల అసోసియేట్ అధ్యక్షులు కుల్లాయప్ప నాయక్, ఫెడరేషన్ నాయకులు, సభ్యులు జనార్ధన్, ప్రభాకర్, భాస్కర్ రెడ్డి, గురుప్రసాద్, లింగారెడ్డి, గుండాలప్ప, ప్రేమ్ కుమార్, నాగరాజు తదితరులు పాల్గొని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, విద్యార్థుల భవిష్యత్తు కోసం అంకితభావంతో సేవలందించిన ఉపాధ్యాయుల సేవలు సమాజానికి ఆదర్శప్రాయమని కొనియాడారు. విద్యారంగానికి విశిష్ట సేవలు అందించిన ఈ ముగ్గురు ఉపాధ్యాయులకు అభినందనలు తెలియజేస్తూ, పదవీ విరమణ అనంతరం వారు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.

అప్పు కట్టమని అడిగినందుకు వ్యక్తిపై కత్తెరతో దాడి..!

- కత్తిపోటు గాయాలతో ఆసుపత్రిలో చేరిన బాధితుడు
- సీసీ కెమెరాలో నమోదైన ఘర్షణ దృశ్యాలు

ఉరవకొండ, జూన్ 30 ప్రభాతవార్త

కత్తెర పోటుకు గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మంగలి లక్ష్మినారాయణ

దాడిని వివరిస్తున్న బాధితుడి భార్య జయలక్ష్మి

సీసీ కెమెరాలో నమోదైన దాడి దృశ్యం

భార్య బంగారు నగలు తాకట్టుపెట్టి ఇప్పించిన 9.5 లక్షల అప్పును తిరిగి కట్టమని అడిగినందుకు తనపై ఇరువురు దాడి చేసి కత్తెరతో పొడిచి గాయపర్చారని పట్టణానికి చెందిన బాధితుడు మంగలి లక్ష్మినారాయణ తెలిపారు. కత్తెర పోటుకు గురై గాయపడిన ఆయన స్థానిక ప్రభుత్వాసుపత్రిలో చేరాడు. ఇక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం వైద్యుల సూచనల మేరకు మెరుగైన చికిత్సకై జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలించారు. లక్ష్మినారాయణ, అతని భార్య జయలక్ష్మి తెలిపిన మేరకు వివరాల్లోకి వెళితే...3 సంవత్సరాల క్రితం నగలు తాకట్టుపెట్టి మరొకరివద్ద ఇప్పించిన 9.5 లక్షల రూపాయల అప్పును కట్టకుండా తమను ఇబ్బందులపాలు చేస్తుండటంతో ఇది వరకే ఏడాది క్రితం పోలీసులకు కూడా పిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఈక్రమంలోనే మంగళవారం ఉదయం గుంతకల్లు రోడ్డులోగల అప్పు తీసుకున్నవారి సెలూన్ దుకాణంవద్దకు వెళ్లి ప్రశ్నించడం జరిగిందన్నారు. ఈ క్రమంలో చిరంజీవి, శ్రీరాములు ఇరువురూ తమతో గొడవకు దిగగా అందుబాటులోవున్న సెలూన్ షాపులోని కత్తెరతో తన కడుపులో పొడవడంతో గాయపడటం జరిగిందని వారు వివరించారు. ఘటనపై బాధితుడు పోలీసులకు పిర్యాదు చేశాడు. కాగా ఘర్షణ, కత్తితో దాడికి సంబంధించిన దృశ్యాలు అక్కడి ఒక దుకాణం ముందున్న సీసీ కెమెరాలో నమోదు కావడం విశేషం. ఈ విషయమై సీఐ బి.మహానందిని వివరణ కోరగా డబ్బు తీసుకొని కట్టనందుకుగాను బాధితుడి పిర్యాదు మేరకు ఇదివరకే చీటింగ్ కేసు నమోదు అయిందన్నారు. దాడి ఘటనపై విచారించి తగిన చర్యలు తీసుకుంటామన్నారు.

జనసేన పార్టీ బలోపేతమే లక్ష్యంగా గ్రామస్థాయి వరకు కమిటీలు

- జూలై 4న అనంతపురంలో జరిగే సమావేశానికి తరలిరావాలి
- జనసేన పార్టీ ఉరవకొండ నియోజకవర్గ ఇంచార్జ్ గౌతమ్‌కుమార్

విలేఖరులతో మాట్లాడుతున్న జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ గౌతమ్‌కుమార్, పార్లమెంట్ సమాచార సేకరణ కమిటీ సభ్యులు చంద్రశేఖర్

ఉరవకొండ, జూన్ 30 ప్రభాతవార్త

జనసేన పార్టీను పార్లమెంటుస్థాయి నుంచి గ్రామస్థాయి వరకు బలోపేతం చేయడమే లక్ష్యంగా నూతన కమిటీలను ఏర్పాటు చేయడం జరుగుతోందని కమిటీల్లో పనిచేయడానికి ఆసక్తి, ఉత్సాహం ఉన్నవారు జూలై 2న అనంతపురంలోని 7 కన్వెన్షన్ హాల్‌లో జరిగే సమావేశానికి తరలిరావాలని ఆ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ గౌతమ్‌కుమార్, పార్లమెంట్ సమాచార సేకరణ కమిటీ సభ్యులు చంద్రశేఖర్ కోరారు. పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో మంగళవారం వారు విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. పార్టీ అధ్యక్షులు కొణిదెల పవన్‌కళ్యాణ్ ఆదేశాల మేరకు జరుగుతున్న నూతన కమిటీల ఏర్పాటు కార్యక్రమం అనంతపురం పార్లమెంట్ కమిటీ అబ్జర్వర్, టిడ్కో ఛైర్మెన్ వేములపాటి అజయకుమార్ ఆధ్వర్యంలో జరుగుతుందన్నారు. ఉరవకొండ నియోజకవర్గంలోని మండలాలు, పంచాయతీలు, గ్రామాల్లో కమిటీలు ఏర్పాటు చేయడం జరుగుతుందని పార్టీ కోసం కష్టపడి పనిచేసే ఆసక్తి, అంకితభావం కల్గిన జనసేన పార్టీ నాయకుల

03ATP30.qxd:03ATP30.qxd 01/07/26 11:41 PM Page 1

గ్రేడ్ I పంచాయతీ కార్యదర్శులు గా 17 మంది కి పదోన్నతి

అనంతపురం రూరల్, జూన్ 30 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని 132 మంది గ్రేడ్ 2 పంచాయతీ కార్య దర్శులకు గ్రేడ్ 1 కార్యదర్శులుగా పదోన్నతి కల్పిస్తూ పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ ఉత్తరాలు జారీ చేయడంతో 132 మంది గ్రేడ్ 2 పంచా యతీ కార్యదర్శుల జీవితాలలో రాష్ట్ర ప్రభుత్వం వెలుగులు నింపింది. ఒకే సంవత్స రంలో రెండు పదోన్నతు లు కల్పించిన, శాఖామంత్రికి, కమీష నర్ కి పదోన్నతి పొందిన పంచాయతీ కార్యదర్శులు కృతజ్ఞతలు తెలియ జేశారు. 132 మంది పదోన్నతి పొందిన కార్యదర్శులలో 17 మందిని అనం తపురం జిల్లాకు కేటాయించడంతో వీరిలో ఐదు మంది పదోన్నతి పొందిన పంచాయతీ కార్యదర్శులు డిపిఓ నుంచి మంగళవారం జాయినింగ్ ఉత్త ర్వులు కాపీలను అందుకున్నారు. మిగిలిన 12 మంది పదోన్నతి కార్య దర్శులు బుధవారం జాయినింగ్ ఉత్తర్వులు జారీ చేస్తారన్నారు. మంగళ వారం జాయినింగ్ ఉత్తర్వులు అందుకున్న వారిలో పి. సర్దార్ వలి.. అనం త రూరల్ మండలం కురుకుంట నుంచి ఏ. నారాయణపురం గ్రామ పంచాయతీ,జి. యం,వి వి ప్రసాద్ గౌడ్, గుత్తి మండలం బేతంపల్లి నుం చి రాప్తాడు మండలం రాప్తాడు గ్రామపంచాయతీ, నరేంద్రబాబు.. తాడిపత్రి మండలం సజ్జలదిన్నె నుంచి అనంతపురం రూరల్ మండలం రాచనపల్లి పంచాయతీ శామీర్.. గుత్తి మండలం కొత్తపేట నుంచి ఉరవకొండ మండలం ఉరవ కొండ పంచాయితీ, మహా బూబ్ బాషా.. గుత్తి మండలం పెద్దొడ్డి నుంచి వజ్రకరూరు మండలం కొనకొం డ్ల గ్రామపం చాయతీకి పోస్టిం గ్లు ఇస్తూ డిపిఓ నాగరా జ్ నాయుడు మంగళవారం ఉత్త ర్వులు కాపీ అంద జేశారు. ఈసందర్భంగా పోస్టింగ్ ఉత్త రాలు కాపీలు అందుకున్న పంచాయతీకార్య దర్శులు మా ట్లాడుతూ గ్రామ పంచా యతీలో ప్రజలందరికీ నిత్యం అందుబాటులో ఉండి గ్రామ పంచాయతీలో గలసమస్య లుఎప్పటి కప్పుడు పరిష్కరిస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి మంచిపేరుతీ సుకొస్తామన్నారు.

పోస్టింగ్ ఉత్తర్వులు అందుకుంటున్న పదోన్నతి పొందిన కార్యదర్శులు

శ్రీ చైతన్య డిగ్రీ కళాశాలలో ఘనంగా మెగా జాబ్ మేళా

- 48 మందికి నియామక పత్రాలు

అనంతపురం న్యూటౌన్, జూన్ 30 ప్రభాతవార్త

అనంతపురం గుత్తి రోడ్డులోని శ్రీ చైతన్య డిగ్రీ కళాశాల, ప్రముఖ యునిక్ ఫిన్ బిజినెస్ స్కూల్ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం కళాశాల ప్రాంగణంలో భారీ జాబ్ మేళా విజయవంతంగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న నిరుద్యోగ యువత నుండి విశే ష స్పందన లభించింది. మొత్తం 195 మంది అభ్యర్థులు హాజరు కాగా రాత పరీక్షలు, గ్రూప్ డిస్కషన్స్, ముఖాముఖి ప్రక్రియల అనంతరం అర్హులైన 48 మంది ప్రతిభావంతులైన అభ్యర్థులను ఆయా కంపెనీల హెచ్. ఆర్ బృం దాలు ఎంపిక చేసి, వారికి అక్కడికక్కడే నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా యునికిఫిన్ బిజినెస్ స్కూల్ వ్యవస్థాపకులు సి.ఎ.మదన్, శ్రీ చైతన్య డిగ్రీ కళాశాల డైరెక్టర్లు రామ కుమార్, సత్యనారా యణలు మాట్లాడుతూ..ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు ప్రత్యేక శుభాకాం క్షలు తెలియజేశారు. మారుతున్న కార్పొరేట్ రంగానికి అనుగుణంగా యువత తమ సాంకేతిక, కమ్యూనికేషన్ నైపుణ్యాలను నిరంతరం పెంపొం దించుకోవాలని పిలుపునిచ్చారు. అనంత పురం ప్రాంత యువతకు ఉపాధి అవకా శాలు కల్పించడంలో ఇరు సం స్థల భాగస్వామ్యం అభినం దనీ యమన్నారు. ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యా పక బృందం, ప్లేస్మెంట్ కోఆర్డిన ేటర్లు, యునిక్ ఫిన్ బిజినెస్ స్కూల్ ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎంపికైన అభ్యర్థులతో కంపెనీ ప్రతినిధులు, కళాశాల అధ్యాపకులు

యువతలో నాయకత్వ లక్షణాల పెంపొందనకు యూత్ క్లబ్ డెవలప్మెంట్ క్యాంపెయిన్

- మైభారత్ ఆధ్వర్యంలో యూత్ క్లబ్ డెవలప్మెంట్ కార్యక్రమం

అనంతపురం న్యూటౌన్, జూన్ 30 ప్రభాతవార్త

యువతలో నాయకత్వ లక్షణాలు, సామాజిక బాధ్యత, సేవా దృక్పథం, దేశాభివృద్ధిలో భాగస్వామ్యాన్ని పెంపొందించేందుకు భారత ప్రభుత్వం, యు వజన వ్యవహారాలు క్రీడల మంత్రిత్వ శాఖ, మేరా యువ భారత్, అనం తపు రం ఆధ్వర్యంలోని యూత్ క్లబ్ డెవలప్మెంట్ క్యాంపెయిన్ కార్యక్రమం నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్.కే.యూనివర్సిటీ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డా.సోమశేఖర్, మై భారత్ కోఆర్డినేటర్ బిసాతి భరత్, రాష్ట్రపతి అవార్డు గ్రహీతలు బిసాటి జీవన్ కుమార్, కె.జయమారుతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ.. యువత దేశ భవి ష్యత్తుకు పునాది అని పేర్కొన్నారు. యువజన సంఘాల ద్వారా యువ తలో నాయకత్వ నైపు ణ్యాలు, జట్టు భావన, సామాజి క సేవా దృక్పథం, సమస్యల పరిష్కార సామర్థం పెం పొందుతాయని తెలిపారు. ఈ కార్య క్రమంలో ప్రగతి పదం యూత్ అసోసియేషన్ సభ్యులు వీరేష్, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎస్.కే.యూ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డా.సోమశేఖర్

గో బ్యాక్ ధర్మేంద్ర ప్రధాన్ - ఎస్ఎఫ్ఐ నాయకులు

అనంతపురం న్యూటౌన్, జూన్ 30 ప్రభాతవార్త

అనంతపూరం సెంట్రల్ యూనివర్సిటీకు జులై 1వ తేదీన వస్తున్న కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ గో బ్యాక్ అంటూ ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓతురు పరమేష్, జిల్లా అధ్యక్షుడు తరిమెలగిరి నినదిం చారు. ఈ సందర్భంగా వారు పత్రిక విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతూ.. మీకు సెంట్రల్ యూనివర్సిటీకి రావడానికి కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మే ంద్ర ప్రధానికి ఎటువంటి అర్హత లేదన్నారు. సెంట్రల్ యూనివర్సి టీ కేటా యించవలసిన ప్రత్యేక కేటాయించవలసిన 100 కోట్ల బడ్జెట్ను ఇప్పట ివర కు సంపూర్ణంగా కేటాయించకపోవడం అరకొరా నిధులతో కేటాయించి సెంట్ర ల్ యూనివర్సిటీ విద్యార్థులపై ఫీజులు బారాలు మోపుతూ విద్యార్థుల నుం చి హాస్టల్, అకాడమిక్ పేరుతో లక్షల రూపాయలు వసూలు చేస్తూ ప్రభు త్వ విద్యను ప్రైవేటు విద్యగా మార్చే ప్రయత్నం కేంద్ర ప్రభుత్వం చేస్తోందన్నారు. యూని వర్సి టీలో అన్ని డిగ్రీ, పీజీ కో ర్సు లను ప్రారంభి ంచవలసిన అవస రం ఉంది. ఈ కార్యక్ర మ లో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపా ధ్యక్షుడు బంగి శివ, సూర్య ప్రకాష్, వెంక టేష్, జిల్లా సహాయ కార్యదర్శి అరుణ్ రషీద్, నవీన్ యాదవ్, జిల్లా కమిటీ సభ్యులు జాకీర్, వంశి, రజిత, భాస్కర్, యశ్వంత్, పరమేష్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

ఓటు హక్కును ప్రతి ఒక్కరూ కాపాడుకోవాలి - ఎంపీటీసీ, వైఎస్ఆర్ సీపీ నాయకులు

అనంతపురం రూరల్, జూన్ 30 ప్రభాతవార్త

ఓటు మన హక్కు అ ఓటు నుప్రతిఒక్కరూకాపాడుకోవాలని సిండికేట్ నగర్ వైఎస్ఆర్సిపి నాయకులు తెలిపారు.

ఎలక్షన్ కమిషన్ నిర్వహిస్తున్న సర్ లో ప్రతి ఒక్క బిఎల్ఎ పాల్గొనాలని రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపు దుర్తి ప్రకాష్ రెడ్డి ఆదేశించడంతో ఆయన ఆదేశాల మేరకు బి యల్ ఓ అండ్ బి యల్ ఏ లతో కలసి మంగళవారం అనంతపురం రూరల్ మండలం రాచా నపల్లి పంచాయతీ లోని సిండికేట్ నగర్ లో ఎనిమిరేషన్ ఫారం డోర్ టూ డోర్ వెళ్లి ఇవ్వడంతో పాటు ఓటుని ఏవిధంగా కాపాడు కోవాలో అనే దానిని ఓటర్ల కు వివరించడం జరిగిందని భారత దేశ పౌరునిగా ఓటు మన హక్కు అ ఓటు హక్కుని కాపాడుకోవలని ఎంపీటీసీ గౌస్, నాయ కులు భాను కోట శివ, శ్రీరామ్ రెడ్డి, పూజారి రామ్మోహన్, చింత గింజల రవి కుమార్, ఉట్టి బాలకృష్ణ, బాబు తెలిపారు. ఈ సందర్భం గా వారు మాట్లాడు తూ రాచా నపల్లి పంచాయతీ సిండికేట్ నగర్లోని వైవీఆర్సిపి నాయ కులు, కార్యకర్తలు, బూత్ బిఎల్ఎలు, అందరూ ఐకమ త్యంతో కలిసి పం చాయతీలోని సిండికేట్ నగర్ లో ప్రతి ఒక్క ఓటరుకు అవగాహన కల్పించారు.

సర్ కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం.

గవిమఠం భూములకు బహిరంగం వేలం - పోటాపోటీగా వేలం.. పెరిగిన ఆదాయం

పామిడి, జూన్ 30 ప్రభాతవార్త

ప్రతిఏటా దేవాలయ భూములకు జరుగుతున్న బహిరంగం వేలం నందు ఈ ఏడాది ఆధాయం పెరిగినట్లు ఉరవకొండ శ్రీ గవిమఠం అసిస్టెంట్ కమీషనర్ గంజి మల్లికార్జున ప్రసాద్ పేర్కొన్నారు. పామిడి గ్రామపంచాయతీ పరిదిలోని పి.కొత్తపల్లి సర్వేనెంబర్ 110లో ఉన్నటువంటి ఉరవకొండ శ్రీ గవిమఠం సంస్థానంకు చెందిన 26.44 ఎకరాల భూమిని రెండు బాగాలుగా విభజించి గ్రామంలోని శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం నందు అసిస్టెంట్ కమీషనర్ గంజి మల్లికార్జున ఆద్వర్యంలో మంగళవారం బహిరంగ వేలం నిర్వహించారు. పోటాపోటీగా జరిగిన బహిరంగ వేలం పాటలో సంత్సరానికి గుత్త రూ.186000లు వచ్చింది గత ఏడాది రూ.30000లు రాగా ప్రస్తుతం ఆధాయం పెరిగినట్టైంది. ఈకా ర్యక్రమంలో పర్యవేక్షణ అధికారి సత్యసాయి జిల్లా డిఈఓబి నరశింహారాజు, అనంతపురం డివిజన్ తనిఖీ అధికారి వన్నూ ర్స్వామి, తాడిపత్రి గ్రూప్ దేవాలయాల ఈఓ రామాంజ నేయులు, గ్రామస్థులు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

.గవిమఠం సంస్థానం భూముల వేలంలో అధికారులు

మండలంలో ఆగని ఇసుక దోపిడి

శింగనమల, జూన్ 30 ప్రభాతవార్త

మండలపరిధిలోని పెన్నానదిలో అక్రమ ఇసుక అడ్డు అదుపు లేకుండా కొందరు వ్యక్తులు దోపిడికి తెర లేపారు. ప్రభుత్వం నుంచి ఎటువంటి అను మతి లేకుండా జెసిబిలు, ఇటాచీలు ఉపయోగించి ఇసుకను ట్రాక్టర్ల ద్వారా నదిలో నుంచి బయటకు తోలి, అనంతరం టిప్పర్ల ద్వారా జిల్లా కేంద్రానికి రాత్రి, పగలు తేడా లేకుండా తరలిస్తున్నారు. ఇంత పెద్ద ఎత్తున ఇసుక రవాణా జరుగుతున్నా సంబంధిత అధికారులు మాత్రం అటువైపు కన్నెత్తి కూ డా చూడటం లేదన్న విమర్శలు ప్రజల నుంచి వ్యక్తం అవుతున్నాయి. అధి కారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుండటంపై స్థానికులు మండి పడు తున్నారు. రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, నది ప్రాంతం నుంచి ఇసుకను విచ్చల విడిగా తరలిస్తే భూగర్భ జలాలు పూర్తిగా అడుగంటి పోయే ప్రమాదం ఉందన్నారు. నీటి వనరులు ఎండి పోయి, పంటలు పండక రైతా ంగం తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని, ఇప్పటికైనా ఉన్నతాధి కారులు స్పందించాలని, మండల పరిధిలో ఇంత బహిరంగంగా ఇసుక దోపిడి జరు గుతున్నా స్థానిక ప్రజా ప్రతినిధులు, ప్రతిపక్ష నేతలు ఇసుక అక్రమ రవా ణాపై మాట్లాడకుండా ఉండి పోవడం తగదని రైతులు అంటున్నారు.

విధి వక్రించిన చిన్నారులకు విద్యా వెలుగులు

- మానవత్వం చాటిన పాత్రికేయ బృందం

యాడికి, జూన్ 30 ప్రభాతవార్త

విధి వక్రించి తల్లిదండ్రుల ఆసరా కోల్పోయిన నలుగురు చిన్నారులకు జర్నలిస్ట్ జోగిరెడ్డి తన తోటి పాత్రికేయ బృందంతో కలిసి మంగళవారం చిన్న సాయంతో వారి భవిష్యత్తుకు వెలుగు నింపి మానవత్వాన్ని చాటుకు న్నారు. యాడికి మండల పరిధిలోని పెద్దపేట గ్రామానికి చెందిన శివప్రసాద్ ఇటీవల ఆయన భార్య హైమావతి క్షణికావేశంలో ప్రాణాలు కోల్పోవడం నాన్న మరణించడంతో అమ్మ జైలుకు వెళ్లాల్సి వచ్చింది. దీంతో ఆ నలుగురు చిన్నారులు అనాథలుగా మారిపోయారు. తల్లి ప్రేమ, తండ్రి ఆసరా రెండూ దూరమై దిక్కుతోచని స్థితిలో పడ్డారు. ఈ విషయం తెలుసుకున్న జర్నలిస్టు జోగిరెడ్డి చలించి పోయారు. వెంటనే ఆ చిన్నారుల వద్దకు వెళ్లి వారి యోగక్షేమాలు తెలుసుకున్నారు. "చదువే మీ భవిష్యత్తుకు బాట" అని వారిలో ధైర్యం నింపారు. వారికి పెన్నులు, పెన్సిళ్లు, నోటుపుస్తకాలు, తదితర విద్యాసామాగ్రిని అందజేసి వారి చదువుకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ కళాశాల ప్రిన్సిపాల్ నిర్మల, పాత్రికేయులు శివషణ్ముఖరెడ్డి, శ్రీనివాసులుగౌడ్, నూర్బాషా, మహమ్మద్ ఫారుక్, గుండా లక్ష్మినారాయణ, ప్రెస్ శీనా, మూలింటి శివప్రసాద్, రాయు డు, రహంతుల్లా, బండారు బా లకృష్ణ, రామకృష్ణ, ధనుం జయ, నాగేశ్వరయ్య, ఆగాపే ఆశ్రమం వ్యవస్థాపకులు బత్తుల ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు విద్యాసామాగ్రి అందచేస్తున్న దృశ్యం

విద్యార్థుల జీవితాలతో చలగాటమాడుతున్న యన్ డీఏ ప్రభుత్వం

- కాంగ్రెస్ పార్టీ డిసిసి జిల్లా అధ్యక్షుడు వై మధుసూధన్ రెడ్డి

అనంతపురం క్రైమ్ జూన్ 30 ప్రభాతవార్త

వరుసగా పోటీ పరీక్షల పేపర్ లీక్ లతో విద్యార్థుల జీవితాలతో ఎన్డీఏ ప్రభుత్వం చెలగాటమాడుతోందని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మధు సూదన్ రెడ్డి ఆరోపించారు. మంగళవారం ఆయన రాహుల్ గాంధీ ఇచ్చిన చాత్రోన్ కి గూండ్ పిలుపులో భాగంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాల యంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. నీట్, ఎస్ఎస్ సి, ఎపిపిఎస్సీ, డిఎస్సీ తదితర పోటీ పరీక్షల నిర్వహణలో కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. పరీక్షల నిర్వహణలో జరుగుతున్న లోపాల వల్ల విద్యార్థుల భవిష్యత్తుతో పాటు వారి ప్రాణాలతో కూడా చెలగాటమాడు తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యువ తకు భద్రత కల్పించే ఉద్యోగాలు కల్పించాలన్నారు. పోటీ పరీక్షల పేప ర్ల లీకేజీకి ప్రభుత్వం బాధ్యత వహించా లన్నారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలి లేకుంటే బర్తరఫ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. దేశంలో విద్యార్థుల పోటీని దృష్టిలో ఉంచుకొని నీట్, ఐఐటీ సీట్లను పెంచాలన్నారు. భారత విద్యార్థులు ఇతర దేశాలకు వెళ్లి ఎంబీబీఎస్ చదవాల్సిన పరిస్థితి సిగ్గుచేటన్నారు. చదువు పూర్తిచేసిన నిరుద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించలేని పరిస్థితుల్లో పాలన సాగుతోందని ఆయన విమర్శించారు. నీట్, సీబీఎస్సీ, మెగా డీఎస్సీ, గ్రూప్1 వంటి అనేక పరీక్షల్లో ప్రభుత్వాల వైఫల్యాలు కనిపించాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు షేక్ ఇమామ్ వలి మాట్లాడు తూయన్ డి ఏ ప్రభుత్వం వరుసగా చేస్తున్న ఓట్ చోరీ, సీట్ చోరీ, పేపర్ చోరీలతో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. యువత, విద్యార్థుల కు అండగా నిలవాల్సిన కేంద్ర ప్రభుత్వం, దేశ ప్రధాని పట్టించుకోకుండా వరుస చోరీలతో సంక్షోభంలో నెట్టివేస్తు వారి భవిష్యత్తును నాశనం చేస్తున్నా రన్నారు. యువత, విద్యార్థుల సమస్యలపై పోరాటం చేసేది, వారి సంక్షేమభి వృద్ధికి పాటు పడేది కాంగ్రెస్ పార్టీ ేఒక్కసాధ్యమన్నారు. లీకులు లేకుండా పరీక్షలు నిర్వహించడం లో కేంద్ర ప్రభుత్వం పూర్తి వైఫ ల్యంతో నిరుద్యోగుల జీవితా లతో చెలగాటం ఆడటంపై ఆగ్ర హం వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ "ది ఫ్యాక్టరీ కోట ఆదేశా లతో "ప్రజలకు, విద్యార్థులకు, నిరు ద్యోగులకు చేరవే స్తామన్నారు. నీట్ పేపర్ లీక్, రాష్ట్రంలో మెగా డీఎ స్సీపై వచ్చిన ఆరోపణలు విద్యార్థుల, నిరుద్యోగుల జీవితాలపై ప్రభావం చూపిందన్నారు. ప్రాథమిక విద్య నుంచి వృత్తి శిక్షణ వరకు యువత ఎక్కు వగా నష్టపోతోం దన్నారని ప్రశ్నా పత్రాల లీకులు, మళ్లీ పరీక్షలు నిర్వహిం చడం, నియామకాలలో తీవ్ర జాప్యం, పెరుగుతున్న నిరుద్యో గం ఇవన్నీ ప్రభు త్వాల అస మర్థత వల్లే జరుగుతున్నా యన్నారు. దీంతో విద్యార్థులు, నిరుద్యోగులు ఆత్మహత్యలకు పాల్పడే పరిస్థితులు ఏర్పడుతున్నాయని ఆరోఏ ంచారు. 2019 నుంచి 2024 వరకు దేశవా ప్తంగా సుమారు 65 పరీక్షల పేపర్లు లీక్ అయిన ఘటనలు జరిగాయాన్నారు. ఆయా పరీక్షల పేపర్ లీక లతో వల్ల జరిగిన అభ్యర్థుల మరణాలకు ప్రభు త్వాలేబాధ్యత వహిం చాల న్నారు. విద్యా వ్యవస్థ దోపిడీ యంత్రంగా మారిందని, వెయ్యి మంది విద్యా ర్థుల్లో కేవలం 12 మందికి మాత్రమే స్థిరమైన ఉద్యోగాలు లభిస్తు న్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడు షేక్ ఇమామ్ వలి, రాష్ట్ర ఓబీసీ ప్రధాన కార్యదర్శి గొల్ల బొజ్జప్ప, కిసాన్ సెల్ జిల్లా అధ్య క్షుడు కృష్ణ, నగర కాంగ్రెస్ పార్టీ నాయకు సుధాకర్, కుందుర్పి మండల సహాయ కార్యదర్శి గోపాల్, చైతన్య, చక్రవర్తి, షణ్ముఖ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి

వైసిపి హయాంలో నీవు మున్సిపల్ చైర్మన్కావడమే ప్రజా స్వామ్యానికి నిదర్శనం

- న్యాయ వాధులపై చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని క్షమాపణ చెప్పాలి

- జెసి ప్రభాకర్రెడ్డి వ్యాఖ్యలను ఖండించి వైసిపి లీగల్ సెల్ నేతలు

అనంతపురం సిటీ, జూన్ 30 ప్రభాతవార్త

వైసిపి హయాంలో ప్రజాస్వామ్యం లేదని చెప్పుకుంటున్న జెసి ప్రభాకర్ ండ్డి వైసిపి హయాంలోనే మున్సిపల్ చైర్మన్ కావడం ప్రజాస్వామ్యానికి నిదర్శనమని వైసిపి లీగల్ సెల్ నేతలు పేర్కొన్నారు. జిల్లా వైసిపి కార్యాలయంలో వైసిపి లీగల్ సెల్ జిల్లా అధ్యక్షులు గాజుల ఉమాపతి, లీగల్ సెల్ నేతలు హరినాథ్రెడ్డి, రాజశేఖర్ యాదవ్, గౌని నాగన్నలు మంగళ వారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ.. జెసి ప్రభాకర్రెడ్డి వైసిపి లీగల్ సెల్ నేతలపై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండించారు.

తాడిపత్రిలో కేశవర్దన్రెడ్డి అనే న్యాయవాదిపై టిడిపి నేతలు దాడులకు పాల్పడటంతో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో బాధితుడిని తాము పరామర్శించి టిడిపి నేతల తీరును ఖండించామన్నారు. అయితే జెసి ప్రభాకర్రెడ్డి విలేకర్ల సమావేశంలో వైసిపి లీగల్ సెల్ నేతలు హరినాథ్రెడ్డి, గౌని నాగన్న, రాజశేఖర్ యాదవ్లపై వాస్తవాలు తెలుసుకోకు ండా అనుచితంగా, సంస్కార హీనంగా మాట్లాడారని విమర్శించారు. తోటి న్యాయవాదిగా పరామర్శించామని పేర్కొన్నారు. జెసి ప్రభాకర్రెడ్డి న్యాయవాదులపై చేసిన అనుచిత వ్యాఖ్యలు విత్డ్రా చేసుకుని క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. జెసి ప్రభాకర్రెడ్డి విమర్శించిన న్యాయవా ధులు హరినాథరెడ్డి, గౌని నాగన్న రాజశేఖర్ యాదవ్లు, ప్రజా సంఘాలు, పౌర హక్కుల సంఘాల్లో పని చేసి ప్రజల పక్షాన పోరాడిన వారని గుర్తించా లన్నారు. వైసిపి హయాంలో ప్రజా స్వామ్యం లేదని చెబు తున్న జెసి ప్రభాకర్రెడ్డి వైసిపి హయాంలో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో నామ మాత్రపు మెజార్టీ ఉన్నా నాటి ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్రెడ్డి ప్రలో భాలకు గురి చేయక పోవడం వల్లే తాను మున్సిపల్ చైర్మన్ అయ్యామని, హ్యాండ్సప్ జగన్ అని మాట్లాడింది మర్చి పోయావా అని వారు ప్రశ్నించారు. ఇప్పటికైనా జెసి ప్రభాకర్రెడ్డి తన వైఖరిని మార్చు కోవాలని వారు సూచించారు. విలేకర్ల సమావేవంలో వైసిపి లీగల్ సెల్ నేతలు నారపరెడ్డి, రాఘవేంద్ర, నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న వైసిపి లీగల్ సెల్ నేతలు

జనసేన నేత కిరణ్ రాయల్పై చర్యలు తీసుకోండి

- పోలీసులకు ఫిర్యాదు చేసిన వైసిపి సోషల్ మీడియా నేతలు

అనంతపురం సిటీ, జూన్ 30 ప్రభాతవార్త

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డిపై అసభ్య ధూషణలు చేసిన జనసేన నేత కిరణ్ రాయల్పై కేసు నమోదు చేసి చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని వైసిపి సోషల్ మీడియా రాష్ట్రప్రధాన కార్యదర్శి షేక్ బాబా సలాం డిమాండ్ చేశారు. నగరంలోని రెండవ పట్టణ పోలీస్స్టేషన్లో సిఐ పుల్లయ్యకు వైసిపి సోషల్ మీడియా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ బాబా సలామ్ ఆధ్వర్యంలో జనసేన నాయకుడు కిరణ్ రాయల్పై మంగళవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బాబా సలామ్ మాట్లాడుతూ.. మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్రెడ్డిపై యూటూబ్ వేదికగా కిరణ్రాయల్ చేసిన వ్యాఖ్యలు సభ్య సమాజం తలదించుకునేలా ఉన్నాయన్నారు. రాజకీ యంలో వ్యక్తిగత దూషణలు చేసే పార్టీలు, నేతలకుపై పుట్టగతులు ఉండవని హెచ్చరించారు. వైసిపి అధినేత వైఎస .జగన్మోహన్రెడ్డికి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేకనే వ్యక్తిగత దూషణలు చేస్తున్నారని ఆయన మండి పడ్డారు. వైఎస్.జగన్మోహ న్రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసే కూటమి నేతల ఇళ్లను ముట్టడి స్తామని ఆయన హెచ్చ రించా రు. పోలీసులు చట్టప రం గా వ్యవహరించి కిరణ్ రాయ ల్పై కేసు నమోదు చేసి కఠిన ంగా శిక్షించాలని ఆయన పేర్కొ న్నా రు. కార్యక్రమంలో వైసిపి సోషల్ మీడియా రాష్ట్ర స యు క్త కార్యదర్శిలు శ్యామ్ సుందర్రెడ్డి, శ్రీకాంత్, శ్రీకాం త్రెడ్డి, విష్ణువర్ధన్రెడ్డి, ప్రచార విభాగం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కల్లు రమేష్గౌడ్, సోషల్ మీడియా అనంతపురం నగరాధ్యక్షులు గోళ్ల శ్రావణ్రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శిలు రవీంద్ర, శ్రీనివాసులు, మనోజ్ కుమార్, సాయి ప్రసాద్, షామీర్షా తదితరులు పాల్గొన్నారు.

పోలీస్స్టేషన్ వద్ద వైసిపి సోషల్ మీడియా నేతలు

విద్యార్థులకు విద్యాసామగ్రి పంపిణీ.

అనంతపురం రూరల్,

జూన్ 30 ప్రభాతవార్త:

లక్ష పుస్తకాల మహాయజ్ఞంలో భాగంగా మగళవారం అనంత రూరల్ మండలం సిండికేట్ నగర్లోని ప్రభుత్వ మండల పరిషత్ ప్రాథమిక పాఠ శాలలో విద్యను అభ్యసించే 1. వ తరగతి నుంచి 5వతరగ తి వరకు గల విద్యార్థులకు విద్య సామా గ్రి నోట్ పుస్తకాలు, పలకలు, పెన్సిల్స్, పెన్నులు, క్యాలండర్లను ఉచితంగా పం పిణి చేసిన మాజీ ఉపాధ్యాయురాలు ప్రమీల ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ లక్ష పుస్తకాల మహా యజ్ఞంలో భాగంగా మంగళవారం సిండికేట్ నగర్ లోని ప్రభుత్వ పాఠశాలలో ఒకటవ తరగతి నుంచి 5వ తరగతి వరకు విద్యనభ్యసిస్తున్న విద్యా ర్థులందరికీ విద్యా సామాగ్రిని పంపిణీ చేయడం జరిగిందన్నారు. విద్యా ర్థులకు విద్యా సామాగ్రి పంపిణీ చేసిన ప్రమీల కి సిండికేట్ నగర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులుపి.వి.వరప్రసాద్, ఉపాధ్యాయులు సరోజమ్మ, తులసమ్మ, హేమలత, పావని లక్ష్మి,ముసలప్ప పిల్లల అందరి తరుపున కృతజ్ఞ తలుతెలియజేశారు.

విద్యార్థులకు విద్యా సామాగ్రి పంపిణీ చేస్తున్న దృశ్యం.

.ఎస్ఐఆర్ అక్రమాలపై ఫిర్యాదు

ఎస్ఐఆర్ అక్రమాలపై డిప్యూటీ తహసీల్దార్కు వినతిపత్రం అందజేస్తున్న వైఎస్సార్సీపీ నాయకులు

గార్లదిన్నె, జూన్ 30,ప్రభాతవార్త :

ఎస్ఐఆర్ కార్యక్రమంలో ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తున్నారని ఆరోపి స్తూ వైఎస్సార్సీపీ నాయకులు మంగళవారం డిప్యూటీ తహసీల్దార్తో పాటు గార్లదిన్నె పోలీసులకు ఫిర్యాదు చేశారు. కల్లూరు గ్రామంలో బీఎల్వో లేకుండానే ఎన్యుమరేషన్ ఫారాలు పంపిణీ చేశారని శింగనమల నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ సాకే శైలజానాథ్ ఆరోపించారు. ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా రైతు విభాగం అధ్యక్షుడు వై. నారాయణరెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సరిబాల ప్రతాపరెడ్డి, మండల అ

04ATP30.qxd:04ATP30.qxd 01/07/26 11:21 PM Page 1

అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లి ఆదరణ పొందాలి.. ఎమ్మెల్యే కాలవ

అదనపు హెల్త్ సెంటర్ ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాలవ

అదనపు హెల్త్ సెంటర్లో వైద్యాధికారులతో ఎమ్మెల్యే కాలవ

డి.హిరెహాళ్ జూన్ 30 ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ప్రజలకు అంది స్తున్న సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్ళి ప్రజాదరణ పొందాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే, తెదేపా పొలిట్ బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు తమ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మంగళ వారం డి.హిరెహాళ్ మండల కేంద్రంలో మండల తెదేపా కన్వీనర్ పాటిల్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డెవలప్మెంట్ డైరెక్టర్ నాగల్లి రాజు, రాయదుర్గం మార్కెట్ రోడ్ చైర్మన్ ఉండాల హనుమంతరెడ్డి, ఎంపీటీసీలు తలారి గంగాధర, మొండి మల్లికార్జున లతో కలిసి బ్లాక్ పబ్లిక్ హెల్త్ సెంటర్, మరమ్మతులు కల్పించిన అంగనవాడి కేంద్రం ను ప్రారంభించారు. 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.50 లక్షల వ్యయంతో నిర్మించిన బ్లాక్ పబ్లిక్ హెల్త్ సెంటర్, రూ.50 వేల వ్యయంతో మరమ్మత్తులు కల్పించిన అంగనవాడి భవనం లను ఎమ్మెల్యే ప్రారంభించి అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో ఏర్పాటుచేసిన సమావేశం లో ఆయన పాల్గొని ప్రభుత్వం చేసిన, చేస్తున్న అభివృద్ధిని ప్రజల కు వివ రించి ఏ విధమైన ఎన్నికలు వచ్చిన కూటమి ప్రభుత్వం అభ్యర్థులు అత్యధిక మెజార్టీతో గెలుపొందేల ప్రజల మన్ననలు పొందుతూ వారి అభిమానం చురగొనాలని ఎమ్మెల్యే కాలవ పేర్కొన్నారు.

రాయదుర్గం ప్రాంత అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తూ అదనపు నిధులు కేటాయి స్తోందన్నారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో అభివృద్ధిని పూర్తిగ విస్మరించి కక్ష రాజకీయాలకు తెరలేపి తెలుగుదేశం పార్టీ వారిపై కక్ష సాధింపు, వ్యక్తిగత దాడులు, బెదిరింపులు, అక్రమ కేసుల్లాంటి రాజకీయ కుట్రలు మినహా వైకా పా చేసిం ది శూన్యమని ఎమ్మెల్యే కాలవ విమర్శించారు. 2024 ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పుతో రాష్ట్రంలో ఏర్పడ్డ కూటమి ప్రభుత్వంతో కొత్త దశ ఆరంభ మైందని పార్టీ శ్రేణులు ఈ విషయాలను ప్రజలకు క్షుణ్ణంగా వివరించాలని వారిని రాజకీయ చైతన్యవంతులను చేయాలని ఎమ్మెల్యే కాలువ పార్టీ శ్రేణులకు తెలిపారు. రాయదుర్గం నియోజకవర్గం వెనుకబాటు తనాన్ని ప్రభు త్వ పెద్దలు, మంత్రుల దృష్టికి పదేపదే తీసుకెళ్లడం ద్వారా అదనపు నిధులు మంజూరు చేయించుకో గలుగుతున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ముఖ్యంగా రోడ్లు, తాగునీరు, సాగునీరు, విద్య, వైద్య రంగాల్లో అదన పు నిధులు రాయదు ర్గానికి కేటాయిస్తూ ప్రభుత్వం ప్రత్యేక ప్రోత్సాహం అందిస్తోందని ఈ అభివృద్ధి మన అభ్యర్థుల విజయాలకు తార్కాణం కావాల ని తెదేపా నాయకులకు ఎమ్మెల్యే సూచించారు. ముఖ్యమంత్రి నేమకల్లు పర్యటన సందర్భంగా ఇచ్చిన హామీలు దశల వారీగా నెరవేరుతున్నాయని మరో మూడేళ్ల పాలనలో రాయదుర్గం నియోజకవర్గం అభివృద్ధికి మరిన్ని నిధులు కేటాయించేలా ప్రభుత్వ పెద్దలు దృష్టికి తీసుకెళ్లి నిధుల మంజూ రుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. సమావేశంలో రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డెవలప్మెంట్ డైరెక్టర్ విన్నపానికి ఎమ్మెల్యే కాలవ స్పందిస్తూ డి.హిరెహాళ్ మండల కేంద్రంలో అదనపు భవనంతో పాటు 30 పడకల ఆసు పత్రి మంజూరు కోసం కృషి చేస్తున్నామని వెల్లడించారు. ఇప్పటికే జూనియర్ కళాశాల మంజూరు చేయించామని, దానికి అవసరమైన భవనాల కోసం నిధులు తీసుకురావ డానికి చర్యలు కొనసా గుతున్నాయని కాలవ తెలి పారు. త్వరలో ఆధునిక వైద్య సేవల కోసం ల్యాబ్‌ను కూడా అందుబాటులోకి తెస్తున్నామని ప్రాధా న్యత క్రమంలో రాబోయే మూడు సంవత్సరాల కాలంలో మిగిలిన పనులను పూర్తి చేస్తామని ఎమ్మెల్యే కాలవ హామీ ఇచ్చారు. ప్రతిపక్షంలో అన్ని ఇబ్బందులను ఓర్చుకొని కష్ట కాలంలో పార్టీ కోసం కష్టపడిన ఓర్చుతో పనిచేసిన నాయకులు, కార్యకర్తలకు తప్పక ప్రాధాన్యత ఉంటుందని ఎమ్మె ల్యే కాలవ సమావేశంలో పార్టీ శ్రేణులకు భరోసా ఇచ్చారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహకారం, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిపాలనా అనుభవం, ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ సహకా రం, సమన్వయం, మంత్రి నారా లోకేష్ సమయస్ఫూర్తి, పరిచయాలు, వేగవంతమైన చర్యలతో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకె ళ్తోందని ఇదే కదా కూటమి అభ్యర్థుల విజయం కు సంకేతమని ఎమ్మెల్యే కాలవ తెలిపారు. కూటమి ప్రభుత్వానికి ఓట్లు వేయ డం వల్ల రాష్ట్రానికి కలుగుతున్న ప్రయోజనాలు అర్థమయ్యేలా గ్రామా ల్లో ప్రజలకు వివరించాల న్నారు. ప్రజలకు జరుగుతున్న మంచి, అభివృద్ధి పనులను ఇంటింటికీ తీసుకెళ్లాలని, ప్రజల విశ్వాసాన్ని మరింత బలోపేతం చేసుకోవాలని పార్టీ శ్రేణులకు సూచించారు. ఎప్పుడు ఏ ఎన్నికలు వచ్చినా కూటమి పార్టీలు విజయభేరి మోగించేలా ప్రజలతో అనుబంధాన్ని మరింత పెంచుకోవాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో దాస్ నాయక్, వైద్యాధికా రులు శ్రవణ్ కుమార్, జస్వంత్, నాజనీన్, సయ్యద్ సాజి దున్ని సా, తెదేపా మాజీ మండల కన్వీనర్లు అంగడి రాజశే ఖర్, మాకాశి వెంకటేశులు, తెదేపా సీనియర్ నాయకులు మహాబలి, మారె న్న, మా కాశి సిద్ధప్ప, న్యాయవాది రామకృష్ణ, బీరగొండు తిప్పే స్వామి, శ్రీరాములు, కళ్యం తిప్పే స్వామి, దొడగట్ట రామాం జనేయులు, మాజీ ఎంపీటీసీలు గుండ్లపల్లి వెంకటేశులు, బోయపాటి రాజు, గ్రామ కమిటీ అధ్యక్షులు తాయప్ప, శెట్రూ విజయ్, తెదేపా నాయకులు వెంకటేశులు, మల్లికార్జున గౌడు, సోమనగౌడు, గోవిందు, శ్రీనివాసులు, భీమరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఉద్యోగికి రిటైర్మెంట్ సర్వసాధారణం

- శేషజీవితం ఆనందంగా గడపాలి పశుసంవర్ధక శాఖలో ఏడి శ్రీరాములు నాయక్ సేవలు మరువలేనివి

- ఏడి శ్రీరాములు నాయక్ పదవి విరమణ లో మాజీ మంత్రి రఘువీరారెడ్డి

మాట్లాడుతున్న మాజీ మంత్రి రఘువీరారెడ్డి

రిటైర్డ్ ఏడి శ్రీరాములు నాయక్ ను సన్మానిస్తున్న దృశ్యం

పెనుకొండ జూన్ 30 ప్రభాతవార్త

పశుసంవర్ధకశాఖలో ఎడి శ్రీరాములునాయక్ సేవలు మరువలే నివని మాజీ మంత్రి రఘువీరారెడ్డి తెలిపారు. మంగళవారం పెనుకొండ పట్టణంలోని పశుసంవర్ధక శాఖ కార్యాలయంలో ఏడి శ్రీరాములునాయక్ పదవి విరమణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీమంత్రి రఘువీరారెడ్డి మాట్లా డుతూ ఉద్యోగులకు రిటైర్మెంట్ అనేది సర్వసాధారణ మని అయితే తన ఉద్యోగ ధర్మాన్ని నిర్వర్తిస్తూ ప్రజలలో మంచి పేరు తెచ్చుకో వాలని తెలిపారు. ఈ క్రమంలో పశుసంవర్ధక శాఖలో శ్రీరాములు నాయక్ సేవలు మరువలేనివని కొనియాడారు. ప్రజలకు ఎప్పుడూ అందు బాటులో ఉంటూ మంచి పేరు తెచ్చుకున్నారన్నారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు ఏ ఐ సి సి మెంబర్ కేటీ శ్రీధర్, పశుసంవర్ధక శాఖ రిటైర్డ్ జె.డి శుభదాస్ ,బంజారా జాతీయ నాయకులు ఎస్కే కేశవనా యక్, రిటైర్డ్ సిఐ ఎస్.కె రామచంద్రనాయక్, సేవాగడ్ అశ్వత్థనాయక్, తంగలాల్ రమేష్, నాగినేని చెరువు మాజీ సర్పంచ్ అంజి నాయక్, అగ్రికల్చర్ ఆఫీసర్ బాలాజీ నాయక్ , పశుసంవర్ధక శాఖ అధికా రులు డాక్టర్ పెంచలయ్య, డాక్టర్ శివశంకర్ నాయక్, ఏ డి అమర్, ఏడి మోహన్ రావు, ఏడి రాములు నాయక్ సతీమణి లక్ష్మీ ఆషా, కుమార్తె రీతుచవహన్ , కుమారుడు మాడే జ్యోతి లాల్ చవహన్, రాయలసీమ బీసీ కన్వీనర్ కొట్టాల శ్రీరాములు, మాజీ సర్పంచ్ చంద్ర కాంతమ్మ, పశుసంవర్ధక ఎల్ ఎస్ ఏ ప్రసాద్, ఓఎస్ మహేష్, వెటర్నరీ అసిస్టెంట్ పవన్, పశుసంవర్ధక శాఖ సిబ్బంది, బిసివి ఎస్టి గౌరవాధ్యక్షులు మంగాపురం ఆటో లక్ష్మినాయక్, స్టోర్ డీలర్లు శ్రీనివా సులునాయక్, వెంకానాయక్, తదితరులు పాల్గొన్నారు.

జీవీఎంకే ఎలైట్ నీట్ కోచింగ్ కోసం అడ్మిషన్లు ప్రారంభం

జి.కవిత

అమరాపురం జూన్ 30 ప్రభాతవార్త

అమరాపురం మండల కేంద్రంలో జీవీఎంకె ఎలైట్ లాంగ్ టర్మ్ నీట్ కోచింగ్ సెంటర్ నందు అడ్మిషన్లు ప్రారంభమైనట్లు కరస్పాండెంట్ జి.కవిత తెలిపారు. కర్ణాటక సరిహద్దు ప్రాంతంలో కాంపిటీషన్ పరీక్షల్లో పాల్గొన దానికి శిక్షణ పొందాలంటే అనంతపురం, హిందూపురం, తాడిపత్రి తదితర సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సి ఉంది. అయితే కర్ణాటక సరిహద్దు ప్రాంతమైన అమరాపురం మండల కేంద్రంలో ఇలాంటి కోచింగ్ సెంటర్ ను ఏర్పాటు చేయడం ద్వారా ఈ ప్రాంత విద్యార్థులకు ఎంతగానో ఉపయోగక రమని విద్యార్థుల తల్లిదండ్రులు, మరియు కోచింగ్ సెంటర్ నిర్వాహకురాలు పేర్కొం టున్నారు. ముఖ్యంగా ఉన్నత విద్య చదవడానికి అనుభవకులైన బోధకుల ద్వారా విద్యార్థులకు శిక్షణ చాలా అవసరం. ప్రశాంత వాతావరణం లో విద్యార్థులకు శిక్షణతో పాటు బాల బాలికలకు ప్రత్యేక హాస్టల్ వసతి కూడా ఏర్పాటు చేసినట్లు కరస్పాండెంట్ తెలిపారు. నీట్ కు ఎంపిక కాని ఎడల చెల్లించిన ఫీజు వాపస్సు చెల్లించబడునని హామీ పత్రంలో ఇవ్వబ డునని ఆమె తెలిపారు పూర్తి వివరాల కోసం 63 0464 1881 ఫోన్ నెంబర్ కు సంప్రదించాలని ఆమె తెలిపారు. ప్రస్తుతం జీవీఎంకే ఎలైట్ కోచింగ్ సెంటర్ నందు శిక్షణ కోసం అడ్మిషన్లు ప్రారం భమైనట్లు ఈ అవకాశాన్ని ఈ ప్రాంత విద్యార్థుల సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు

పోస్ట్ మాన్ అల్లా బకాష్ కుటుంబం సేవలు అద్వితీయం

- ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి

అల్లా బకాష్ దంపతులను అభినందిస్తున్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె

పుట్టపర్తి, జూన్ 30, ప్రభాతవార్త

పుట్టపర్తి పట్టణంలో పోస్ట్ మాన్ అల్లా బకాష్ చిరుద్యోగి గానే పనిచేస్తూ తన కుటుంబ సభ్యులతో సమాజానికి అందిస్తున్న సేవలు అద్వితీయమని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి లు పేర్కొన్నారు. పుట్టపర్తి లోని సాయి ఆరామంలో మంగళవారం ఏర్పాటు చేసిన పోస్ట్ మ్యాన్ కామ్రేడ్ అల్లా బకాష్ పదవీ విరమణ సన్మాన కార్య క్రమానికి పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భ ంగా అల్లా బకాష్‌ను ,వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే, మాజీ మంత్రి లు శాలువాతో సత్కరించి, జ్ఞాపిక అందజేసి ఘనంగా సన్మానించారు. జి అల్లా బకాష్ హిందూపురం డివిజన్ ప్రశాంతి నిలయం ఎస్ఓ నందు 1994 నుండి దాదాపు 32 సంవత్సరముల పాటు పోస్ట్ మ్యాన్ గా విశేష సేవలం దించారు. ఆయన పోస్ట్ మాన్ గానే కాకుండా సమాజ సేవలో సైతం తనవ ంతు పాత్ర పోషిస్తూ వివిధ రకాల సేవ కార్యక్రమాలను చేపడుతూ వచ్చారు. అలాగే తండ్రి అడుగుజాడల్లో నడుస్తూ ఆయన కుమారుడు షామి ర్ సైతం తన సోదరులు, మిత్ర బృందంతో కలిసి కరోనా కష్ట సమ యంలో విశిష్ట సేవలు అందించారు. చనిపోయిన వారికి కూడా అంతక్రియలు నిర్వహిం చడానికి సొంత కుటుంబ సభ్యులే రాని సమయంలో కూడా నేనున్నానంటూ ప్రాణాల సైతం పణంగా పెట్టి ఖిద్మత్ ఎ ఖల్క్ చారిటబుల్ ట్రస్ట్ స్థాపించి కోవిడ్ తో చనిపోయిన వారికి అంతక్రియలు నిర్వహించి మానవత్వం చాటుకున్నాడు. అంతేకాకు ండా సమాజంలో పీడితు లైన అభాగ్యులకు దాతల సహకారంతో ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజల ఆదరణ చూరగొన్నారు. ఒకే వేదికపై తండ్రి అ ల్లా బకాష్ ఆయనకుమారుడు షామీర్ లను వివిధ సేవా సంస్థల ప్ర తిని ధులు, నాయ కులు శాలు వాతో సత్కరించి పూలమా లలు వేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాజీ మంత్రులతో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు సామకోటి ఆదినారాయణ, మహమ్మద్ రఫీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లైవ్ స్టాక్ డైరెక్టర్ యశోద రాయుడు ,టీఎన్ఎస్ఎఫ్ ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు, రాష్ట్ర సాంస్కృతిక విభాగ అధ్యక్షులు కరణం సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్త పోతల రాజు నారాయణస్వామి, ెండవ వార్డు ఇంచార్జ్ శేషు,మాజీ వాణిజ్య విభాగ కార్యదర్శి చింత దామో దర్,కొరియర్ రమేష్,పాపా రాయుడు, ఎస్సీ సెల్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఏ సాయి ప్రసాద్, ఆయన శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

పిఎండిఎస్ పద్ధతి ద్వారా ప్రకృతి వ్యవసాయంకు రైతులు ముందుకు రావాలి

- కలెక్టర్ శ్యాం ప్రసాద్

పిఎండిఎస్ పద్ధతి ద్వారా సాగుచేసిన రైతు పొలంలో విత్తనాలను విత్తు తున్న కలెక్టర్ నాయకులు.

రంగనాథ స్వామిని దర్శించుకుంటున్న జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్

సోమందేపల్లి జూన్ 30 ప్రభాతవార్త

మండలంలోని గుడిపల్లి గ్రామంలో పిఎండిఎస్ పద్ధతి ద్వారా సాగు చేస్తున్న రైతు రంగప్ప పొలంలో పంటను పరిశీలించి ఇలాంటి పంటను పండిం చడానికి ప్రతి ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ రైతు లకు పిలుపునిచ్చారు మంగళవారం గుడిపల్లి, పాపిరెడ్డిపల్లి, సోమం దేపల్లి పంచా యతీ కార్యాలయం, అంగన్వాడి కేంద్రం,తహశీల్దార్ కార్యాల యం తదితర కార్యాలయాలను తనిఖ చేశారు.గుడిపల్లి గ్రామంలో గల రంగప్ప అను రైతు పొలంలో 40 ఎకరాల విస్తీర్ణంలో పిఎండిఎస్ పద్ధతిలో సాగు చేస్తున్న పొలాలను జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ క్షుణ్ణంగా పరిశీలించారు .ప్రకృతి వ్యవసాయంలో పిఎండిఎస్ పద్ధతి ద్వారాసాగు చేయు పద్ధతిని డిపిఎం లక్ష్మానాయక్ పూర్తిగా వివరించారు .ఈ విధంగా సాగు చేయడానికి రైతులందరూ ముందుకు రావా లని కర్లెక్టర్ పిలుపునిచ్చారు . విత్తనాలను పొలంలో ట్రాక్టర్ ద్వారా విత్తడం . ఎల్ నినో ప్రభావం కారణంగా రైతులం దరూ పొలాలు ఎండబెట్టకుండా ఈ పద్ధతిలో పంటలు సాగు చేయాలని సూచించారు పాపిరెడ్డి గ్రామము లో సార్ ప్రోగ్రామ్ ను తనిఖీ చేయడం జరిగింది, రంగనాథ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు సోమందేపల్లి పట్టణంలో అంగన్వాడి కేంద్రంలో హాజరు నమోదు రిజిస్టర్,ఎగ్,పాలు తదితర రికార్డులను .పంచాయతీ కార్యాలయం, సచివాలయం , తహశీల్దార్ కార్యాలయంలో పి.జి.ఆర్.ఎస్ అర్జీలను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ మారుతి ప్రసాద్, ఎంపిడిఓ వెంకట లక్ష్మమ్మ, సబ్ ఇనస్పెక్టర్ సుధాకర్,అగ్రికల్చర్ ఏ.ఓ విజయ్ భారతి, ఎన్డీఏ కూటమి నాయకులు రాష్ట్ర నగర ఉపర కార్పొరేషన్ ఛైర్మన్ రంగేపల్లి వెంకటరమణ,వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ డి.వి.ఆం జనేయులు, టీడీపీ మండల కన్వీనర్ నడిమిపల్లి వెంకటేష్,మాజీ ఎంపీటీసీ కిష్టప్ప, గోరంట్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ శైలజవెంకటేష్,జనసేన నాయకులు నాగరాజు, టీడీపీ మద్దిలేటి,వెలగ మేకలపల్లి నరసింహా తదితరులు పాల్గొన్నారు.

చెల్లా రాజేంద్రప్రసాద్ సేవలు ఎందరికో ఆదర్శం

- శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

చెల్లా రాజేంద్ర ప్రసాద్‌ను సన్మానిస్తున్న దృశ్యం

ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ, చల్లా రాజేంద్ర ప్రసాద్

శింగనమల, జూన్ 30 ప్రభాతవార్త

మీనాక్షమ్మ సమ్మిళిత వికాస కేంద్రం సందర్శనకు విచ్చేసిన కాంటినెంటల్ కాఫీ అధినేత ప్రముఖ పారిశ్రామిక వేత్త సేవా తత్పరుడు, సిసిఎల్ ప్రాడెక్ట్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ చల్లా రాజేంద్రప్రసాద్‌ను శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సత్కరించి పూల బొకేను అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్య, వైద్యం, దివ్యాంగుల సంక్షేమం వంటి రంగాలలో ఆయన అందిస్తున్న సేవలు ఎందరికో ఆదర్శనీయమని ఆయన కొనియాడారు. అనంతరం దృష్టి ్లో పం వున్న చిన్నారులను ఆప్యాయంగా పలకరించి వారి విద్యాభ్యాసాన్ని అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక తీసుకున్న నిర్ణయం దృష్టిలోపం వున్న విద్యార్థులు సైన్స్ గ్రూపుల్లో సాధా రణ విద్యార్థ లతో కలిసి సమానంగా ఇంటర్మీడియెట్ చదివే అవకాశం కల్పి ంచడం, అలాగే ప్రాక్టికల్ పరీక్షలకు బదులుగా ప్రత్యేక ఎన్‌సిక్యూ విధానాన్ని ప్రవేశ పెట్టడం ఎంతో అభినందనీ యమ న్నారు. దివ్యాంగుల అభివృద్ధికి తమ కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడు అందుబాటులో ఉంటుందని వారు భరోసా యిచ్చారు.

వేడుకలా సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

బాధితులకు చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు

రాయదుర్గం జూన్ 30 ప్రభాతవార్త

రాయదుర్గం నియోజకవర్గ కేంద్రంలో ఒక వేడుకను తలపించేలా ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. స్థానిక శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి నియోజకవర్గ నలుమూలల నుండి లబ్ధిదారులు, ప్రజలు, పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. నిరుపేదల ఆరోగ్య భద్రతకు, ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా నిలవడమే పరమావధిగా సాగిన ఈ చెక్కుల పంపిణీ కార్యక్రమం పట్టణంలో కోలాహలాన్ని నింపింది. ఇది వందలాది నిరుపేద కుటుంబాల్లో వెలుగులు నింపిన గొప్ప కార్య క్రమంగా సాగింది. రాయదుర్గం పట్టణంలోని శ్రీ సీతారామాంజనేయ స్వామి కళ్యాణమండపంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు 73మంది లబ్ధిదారులకు రూ.34.93లక్షల విలువైన చెక్కులు అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాయదుర్గం నియోజక వర్గ వ్యాప్తం గా కూటమి ప్రభుత్వం ఏర్పాటైన ఈ రెండేళ్లలో 480 మందికి రూ. 2.99 కోట్ల మేరసాయం అందించామన్నారు. రాయదుర్గం వెనుకబడిన ప్రాంతం కావడంతో ఇక్కడ పేద, మధ్య తరగతి కుటుంబాలు అధికంగా ఉన్నాయన్నా రు. ముఖ్యంగా వైద్య అవసరాల కోసం పెద్ద పట్టణాలకు వెళ్లాల్సి రావడం, చికిత్స ఖర్చులు భరించలేక అనేక కుటుంబా లు అప్పుల బారిన పడుతున్న పరిస్థితులు ఉన్నాయని వివరించారు. పేదలకు ఆర్థిక సాయం వెనక ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు మానవీయ కోణాన్ని ప్రశంసించారు. పేదరికం కారణంగా ఏ ఒక్కరూ వైద్యానికి దూరం కాకూడద న్నదే ముఖ్యమంత్రి దృఢ సంకల్పమని ఆయన పేర్కొన్నారు. అనారోగ్యంతో ఇబ్బం ది పడుతూ, ఆర్థిక స్థోమత లేక కార్పొరేట్ వైద్యం చేయించుకోలేని నిరుపేద కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ఒక సంజీవనిలా మారిందని కొని యాడారు. ఎంతటి క్లిష్ట పరిస్థితుల్లోనైనా ముఖ్యమంత్రి అత్యంత ఉదారతతో స్పందిస్తూ రికార్డు స్థాయిలో నిధులను మంజూరు చేయడం వారి ప్రజా రంజక పాలనకు అద్దం పడుతోందని వివరించారు. వెనుకబడ్డ రాయదుర్గం ప్రాంతంపై ముఖ్యమం త్రికి ప్రత్యేక అభిమానం ఉన్నందునే ఇంత భారీ స్థాయిలో పేద లకు ఆర్థిక సాయం అందుతోం దన్నారు. నియోజ కవర్గంలో ఏ పేద కుటుంబానికి ఏ కష్టం వచ్చినా స్పందిస్తూ... బాధితుల దరఖా స్తులను తానే స్వయంగా ముఖ్యమంత్రి కార్యాలయంతో సమన్వయ పరుస్తున్నట్లు తెలిపా రు. దాని వల్లే రికార్డు స్థాయిలో త్వరితగతిన బాధిత లకు చెక్కులు మంజూ రు అవుతున్నాయ న్నారు. ప్రజాక్షేమమే ధ్యేయంగా, నిరంతరం ప్రజల్లో ఉంటూ వారి కష్టాలను తీర్చుతునందుకు ఎంతో ఆనందంగా, గర్వకా రణ మని ఉందని హర్షం వ్యక్తం చేశారు.. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు బండి కృష్ణ మూర్తి, మండల పార్టీ అధ్యక్షులు కురుబ హను మంతు, కాదలూరు మోహన్ రెడ్డి, కాలువ సన్నన్న, వన్నారెడ్డి, కురుబ మల్లెన్న ,మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ దాసవేంద్ర, కార్పొరేషన్ డైరెక్టరులు ఉప్పర ఆనంద్, పోరాళ్ల పురుషోత్తం, మాజీ కార్పొరేషన్ డైరెక్టర్ ్టకసాల హనుమంతు, మాజీ కౌన్సిలర్లు బండి భారతి, ప్రశాంతి, వేణు, గుద్దిటి లోకేష్, ఎంపీటీసీలు తలారి గంగాధర్, మొండి మల్లికార్జున, సుదర్శన్, రమేష్, కరెన్న, తదితరులు పాల్గొన్నారు.

ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చంద్రశేఖర్ సేవలు మరువలేనివి

- ఘనంగా సన్మానించిన అధికారులు

చంద్రశేఖర్‌ను సన్మానిస్తున్న కమిషనర్, ఇంజనీరింగ్ అధికారులు

అనంతపురం జూన్ 30 ప్రభాతవార్త

నగరపాలక సంస్థలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా చంద్రశేఖర్ చేసిన సేవలు మరవలేనివని నగరపాలకసంస్థ కమిషనర ఎం.జశ్వ ంత్‌రావ్ కొనియాడారు. మంగళవారం స్థానిక న్యూ కౌన్సి ల్ సమావేశపు హాల్‌లో ఆయనతో పాటు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ షాకీర్ తదితరులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డి.ఈ.లు సుభాష్ చంద్రబోస్, వెంకటసుబ్బయ్య, దాక్షాయ ణి, టాప్ ఇన్‌స్పెక్టర్ మహబూబ్‌బాషా తదితరులతో పాటు ఇతర శాఖల అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది ఘనంగా సన్మానించారు.

రాష్ట్రపతి పర్యటన కోసం ఏర్పాట్లు పూర్తి జిల్లా కలెక్టర్ ఆనంద్

ఏర్పాట్లను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ ఆనంద్

బుక్కరాయసముద్రం జూన్ 30 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం మండల జంతులూరు వద్దనున్న సెంట్రల్ యూనివర్సిటీ లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పర్యటన నేపథ్యంలో ట్రయలన రన్ పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ తెలిపారు. ఈ సందర్భంగ వారు మాట్లడుతూ ఆంధ్రప్రదేశ్ కేంద్ర విశ్వవిద్యాలయం మొదటి స్నాత కోత్సవానికి ముఖ్య అథితిగా హాజరవుతున్న నేపథ్యంలో మంగళవారం సెంట్రల్ యూనివర్సిటీలో ట్రయల్ రన్ చేపట్టారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ తోపాటు జిల్లా ఎస్పీ జగదీష్,రాష్ట్ర ఐ.ఎస్.డబ్ల్యు ఎస్పీ ఆరిఫ్,ఎయిర్ ఫోర్స్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.ట్రయల్ రన్‌లో భాగంగా కేంద్ర విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ నుంచి మెయిన్ గేట్ మీదుగా స్నాతకోత్సవ కార్యక్రమం వేదిక వద్దకు రాష్ట్రపతి కాన్వాయ్‌ని తీసుకెళ్ళడం, అక్కడ ఏర్పాట్లు,రాష్ట్రపతి కాన్వాయ్‌ని తిరిగి హెలిప్యాడ్ వరకు తీసుకెళ్లడం లాంటివి విజయవంతంగా చేపట్టారు.ఈ సందర్భంగా హెలిప్యాడ్,స్నాతకోత్సవ కార్యక్రమం వేదిక, తదితర ప్రాంతాలవద్ద బందోబస్తు,భద్రత,ఇతర అన్ని ఏర్పాట్లను సమీక్షించి అధికారులకు జిల్లా కలెక్టర్,జిల్లా ఎస్పీలు పలు సూచనలు చేశారు.అనంతరం కలెక్టర్ మాట్లడుతూ కేంద్ర విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్ద ప్రత్యేకంగా రూమ్‌ను ఏర్పాటు చేయాలన్నారు. హెలిప్యాడ్‌లో ఎలాంటి దుమ్ము లేవకు ండ వాటరింగ్ నిత్యం కొనసాగిం చాలని అధికారులను ఆదేశిం చారు. కాన్వాయ్‌లో ఏఏ వాహనాలు ఉండాలి అ